## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَهُوَ الَّذِيْ مَدَّ الْأَرْضَ وَجَعَلَ فِيْهَا رَوَاسِيَ وَأَنْهَارًا وَمِنْ كُلِّ الثَّمَرَاتِ جَعَلَ فِيْهَا زَوْجَيْنِ اثْنَيْنِ يُغْشِي اللَّيْلَ النَّهَارَ إِنَّ فِيْ ذٰلِكَ لَآيَاتٍ لِّقَوْمٍ يَتَفَكَّرُوْنَ ○ (سورة الرعد آیت 4)

**అనువాదం:** భూమిని వ్యాపింపజేసిన వాడే అతడు, దానిలో పర్వతములు, నదులు సృష్టించెను. వివిధములైన ఫలములలో అతడు రెండ్రెండు జతలు చేసెను. రాత్రితో పగలును, అతడు కప్పివేసెను. నిశ్చయముగా దీనిలో ఆలోచించువారి కొరకు సంకేతములు గలవు. **( అర్రాద్: 4)**


بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْد

وَلَقَدْ نَصَرَكُمُ اللهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR** Qadian

www.akhbarbadrqadian.in

సంపుటి: **9**

సంచిక : **36**

వార్షిక చందా 600/-రూ॥

**05 సెప్టెంబర్ 2024 క్రీ, శ. 05 తబూక్ 1403 హి, శ.**

**01 రబీఉల్ అవ్వల్ 1446 హి,ఖ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ

---

సూఫీలు ప్రగతి పథానికి రెండు మార్గాలను నిర్ధేశించారు. ఒకటి కృషి శీలత, రెండవది మమేకం. కృషి శీలత అనగా ప్రజలు స్వయముగా తమ విజ్ఞతతో ఆలోచించి దేవుడు మరియు అతని అవతార పురుషుల మార్గమును అవలంభించడం.

## హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:

### ప్రగతి పథానికి రెండు మార్గాలు:-

నమాజ్‌ను స్థిరపర్చుట:-

ఆ తరువాత నిష్టాపరుని ఘనతను తెల్పుచూ వ యుఖీమూనస్సలాత (బఖరహ్:4) అనగా వారు నమాజ్‌ను స్థిరపర్చుదురు అని పేర్కొనడం జరిగింది. ఇక్కడ స్థిరపర్చడం అనే పదాన్ని ఉచ్చరించడం జరిగింది. ఈ పదము కూడ నిష్టాపరుని ప్రత్యేకతను సూచిస్తూ ఆడంభ రమును కోరుకుంటుంది. అనగా వారు నమాజ్‌ను ప్రారంభించగానే కలిగే రకరకాల ఆలోచనలను ఎదుర్కొవలసి ఉంటుంది. ఈ క్రమంలో అతని నమాజ్ పడిపోతుంది. కావున దానిని మరల వారు స్థిరపర్చవలసి ఉంటుంది. వారు అల్లాహ్ అక్బర్ అని ప్రారంభించగానే అసంఖ్యాకమైన ఆలోచనలు వారి హృదయంలో చేరి వారికి భంగాన్ని కల్గిస్తూ వారిని నమాజ్ నుండి మరెక్కడికో తీసుకవెళ్ళుతాయి. ఇలా వారొక సమస్యను ఎదుర్కొవలసి యుంటుంది. అయినా కూడ వారు కొంత మేర ఆసక్తి, అభిష్టంతో పోరాడుతూనే ఉంటారు. కాని పడిపోయిన నమాజ్‌ను ఎంత కష్టమైనను స్థిరపర్చాలనే ఆవేధనలో ఉంటారు. పదే పదే ఇయ్యాకనఅబుదూ వ ఇయ్యాక నస్తయీన్ అని ఉచ్చరిస్తూ నమాజ్‌ను స్థిరపర్చుటకై దుఆలు చేయుదురు. అంతేగాకా తమ నమాజ్ స్థిరముగా నిలుచుటకై సిరాతల్ ముస్తఖీమ్ అని మర్గాదర్శకమును కూడ యాచించుదురు. ఆ ఆలోచనలకు భిన్నముగా నిష్టాపరుడు ఒక బాలుడి వలే దేవుని సన్నిదిలో మొకరిల్లుచూ, నేను అఖ్లద ఇలల్ అర్జి (ఆరాఫ్:177) స్థితికి పడిపోవుచున్నానని విలపించును. నిష్టాపరుడు నమాజ్‌లో మనస్సుతో చేయు యుద్ధం ఇది. దీనిపైనే పుణ్యము ఆధారపడి యుండును.

నమాజ్‌లో కలిగే ఆలోచనలను కొందరు వెను వెంటనే దూరం చేసూకొనుటకు ప్రయత్నించెదరు. వాస్తవానికి యుఖీమూనస్సలాత భావం వీరి ఆలోచనలకు భిన్నముగా యుండును. దేవునికి ఈ విషయం తెలియదా?. హజ్రత్ షేక్ అబ్దుల్ ఖాదిర్ జీలాని (రహ్మతుల్లాహ్ అలైహి) ఇలా తెల్పిరి. కృషి చేయునంత వరకే పుణ్యము లభించును. కృషి అంతమైన వెంటనే పుణ్యఫలము కూడ అంతమవును. కావున ఈ కోణంతో చూసినచో నిష్టాపరుడు ఒకనిర్ధిష్ట కృషితో ఆలోచనలను ఎదుర్కొనంత వరకు నమాజ్, ఉపవాసములు సత్కారములు అనబడును. కాని వీటిలో వారికి ఒక ఉన్నత స్థాయి లభించి, నిష్టాపరత ఆడంభరము నుండి నమాజ్, ఉపవాస దీక్షకులు బయపడి సామార్థ్యపు స్థితికి చేరున్నప్పుడు నమాజ్ మరియు ఉపవాసములు సత్కారములు అనబడవు. ఈ సందర్భములో మరల వారు ఇలా ప్రశ్నించిరి. ఎందుకనగా ఆడంభరతో ప్రయత్నించినంత వరకే పుణ్యము లభిస్తుంది. కావున ఈ స్థితిలో నమాజ్‌లు మినహాయింపబడునా?. ఇందుకు సమాధానమునిస్తూ మరల వారిట్లు తెల్పిరి. ఈ స్థితిలో నమాజ్‌లు మరియు ఉపవాసములు సత్కారములు కాకుండా ఒక బహుమానముగా పరివర్తనం చెందుతాయి. అప్పుడు ఈ నమాజ్ అతని ఆధ్యాత్మిక భోజనంగా మరియు కన్నులకు చల్లదనముగా మారుతుంది. ఒక రకముగా దీనిని ప్రత్యక్ష స్వర్గమందురు.

ప్రయత్నించేవారు మరియు పోరాడేవారితో ఇలాంటి వారిని పోల్చి చూచినచో వీరు మోక్షపరులు అనబడుదురు. దీని అర్థమేమనగా, మానవ కృషి ముగిసిపోయినచో అతనిని సమస్యలు కూడ అంతమవును. ఉదా॥ ఒక హిజ్రా నేను ఏ మహిళను కన్నెత్తి చూడనని చెప్పుకున్నచో అతని అట్టి చర్య అతనికి ఎలాంటి అనుగ్రహమును, పుణ్యమును చేకూర్చును. అతనిలో చెడుచూపు అనేది ఉండదు. కాని ఒక పురుషుడు ప్రేరేపితుడైనను అలా చూడకుండ ఉన్నచో అతడు పుణ్యమునకు అర్హుడగును. ఈ విధముగానే మానవుడు కొన్ని వేల స్థానాలను అధిరోహించవలసి ఉంటుంది. కొన్ని కొన్ని సందర్భాలలో వారి మేథస్సు వారిపై ఆధిపత్యంను చూపుతుంది. అలాంటప్పుడు అతడు మనోవాంచలను ఓడించినచో అతడు స్వర్గములో ఉన్నట్లే. కాని అతనికి మొదట్లో లభించిన పుణ్యము లభించదు. ఎందుకనగా అతడు పదోన్నతి పొందెను. కావున అతడు స్వర్గపు మాధుర్యమును ఆస్వాదించును. కాని మొదట లభించిన మాధుర్యము అతనికి లభించదు. ఎందుకనగా మానవుడు ఒక పనిని ఆడంభరతతో క్రమేణా చేయునప్పుడు అది ఒక స్వాభావికముగా మారిపోవును. కావున ఒక వ్యక్తి స్వాభావిక స్థితిలో పొందు మాధుర్యము అతనిని అతని స్వాభావిక స్థితి నుండి మరల్చలేదు. అతడు అక్కడి నుండి ఎన్నడు స్థానచలనం చేయడు. అతనికి నిష్టా, నిష్టాపరతల చివరి స్థాయిల అవగాహలు పూర్తిగా తెలియకుండును. కాని అతడు ఒక వాగ్దానమును చేయును.

(మల్ఫూజాత్ సంపుటి 1, పేజి 17-18)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

హజ్రత్ ఆయిషా రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. మీ కంటే పూర్వపు జాతులు నాశనం కావడానికి గల కారణం ఏమిటనగా, ఎవరైన పెద్దింటి వారు దొంగతనానికి పాల్పడినచో వారు వారిని వదిలివేసేవారు. ఒకవేళ ఎవరైన పేదింటి వారు దొంగతనం చేసినచో వారు వారిని శిక్షించించే వారు. అల్లాహ్ ప్రమాణం! ఒకవేళ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) కుమార్తె ఫాతిమా దొంగతనం చేసినా కూడ నేను ఆమే చేతిని తీసి వేయించుతాను.

**(బుఖారి కితాబు స్సుల్హి బాబ్ స్సుల్హి ఫిద్దీయతి)**

హజ్రత్ అనస్ రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఆధారం చేసుకొని ఇలా ఉల్లేఖించారు. హుజూర్ (స) ఇలా తెలిపారు. ఎవరిలోనైతే ఈ మూడు ప్రత్యేకతలు ఉంటాయో వారు విశ్వాసపు అభిరుచిని పొందుతారు. మొదటి ప్రత్యేకత : ఇతర వస్తువులన్నింటి కంటే అల్లాహ్ మరియు అతని ప్రవక్త (స) నే ఎక్కువగా ప్రేమించడం. రెండవ ప్రత్యేకత : అల్లాహ్ ప్రీతి కొరకే ఇతరులను అభిమానించడం. మూడవ ప్రత్యేకత: తనను నరకంలో పడవేయడాన్ని ఎంతగా అయిష్ట పడుతాడో అవిశ్వాసం వైపు మరలుటకు కూడ అంతగా అయిష్ట పడడం.

**(బుఖారి కితాబుల్ ఈమాన్, బాబ్ హలావతిల్ ఈయాన్).**

ఈ సంచికలో...


(1) హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ గారి జుమా ప్రసంగం .... ......పేజి 3లో.

(2) హజ్రత్ ఇమాం మహ్దీ అలైహిస్సలాం కాలంలో సూర్య, చంద్ర గ్రహణములను గూర్చిన భవిష్యవాణి..... పేజి 10లో.



జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

## అహ్మదియ్య ముస్లిం జమాఅత్ సంక్షిప్త పరిచయము.

అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ప్రపంచ వ్యాప్తమైన ఒక ముస్లిం జమాఅత్. గత 130 సంవత్సరాలుగా ప్రపంచ వ్యాప్తముగా మానవ సేవ చేయుచే 204 దేశాలలో వ్యాపించినది. మరియు కోట్లాది శుద్ధాత్మాలను ఒకే అధ్మాత్మిక నాయకత్వముపై ప్రోగు చేసి సకల దుష్కార్యముల నుండి దూరము చేస్తూ, మూడు పువ్వులు ఆరు కాయలుగా ప్రగతి పథముపై పయనిస్తూ ప్రపంచ నలుమూలలకు వ్యాపించుచున్నది.

నవీన భూమ్యాకాశముల నిర్మాణం కొరకై ప్రపంచ వ్యాప్తముగా ఆధ్మాత్మిక నైతిక విలువల సత్యమును చాటుచు విజయవంతమైన ఒక నూతన శతాబ్దిలోకి ప్రవేశించినది.

పవిత్ర భారతదేశపు పంజాబ్ రాష్ట్రంలోని గుర్దాస్‌పూర్ జిల్లా, బాటాల నగరపు పర్గణలోని ఒక అపరిచిత కుగ్రామమైన ఖాదియాన్‌లో అహ్మదియ్య ముస్లిం జమాఅత్ సమాజ స్థాపకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం గారు 1835లో జన్మించారు.

అంతిమ కాలములో ఒక నియమిత సంస్కర్త అవతరించునని సర్వ ధర్మముల గ్రంధములలో భవిష్యవాణులు గలవు. కావున ఆ పోలికలు నాలో గలవు అని, నేను అసంస్కర్తను అని వీరు ప్రకటించారు.

ముస్లింలకు మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్ అని, క్రైస్తవులకు యేసుక్రిస్తుడను అని, యూదులకు దావీదుడను అని, హిందువులకు కల్కీ అవతారుడు అనగా కృష్ణావతారుడనని వీరు ప్రకటించారు.

ఏకేశ్వరుడైన అల్లాహ్ ప్రచారము, సర్వ జాతుల సర్వ ధర్మముల మధ్య సత్సంబంధాలు ఏర్పరచి ప్రపంచ వ్యాప్తమగు ఒకే సంస్కృతి, సభ్యత నెలకొల్పుటయే అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ముఖ్యోద్దేశము. ఇట్టి ఉత్తమ, గొప్ప ఉద్దేశమును పూర్తి చేయుట కొరకు దీని ప్రచారకులు, స్వచ్ఛంద సేవకులు ప్రపంచ నలుమూలలలో వ్యాపించి కృషి చేయుచున్నారు. అల్లాహ్ వీరిని సంబోధించి ఇలా తెలిపెను.

**" ప్రపంచమునకు మార్గ దర్శకుడు ఒకడు వచ్చెను. అయితే ప్రపంచం అతనిని స్వీకరించ లేదు, కాని అల్లాహ్ అతనిని స్వీకరించెను మరియు గొప్ప గొప్ప విజయ మార్గములతో అతని సత్యమును స్పష్టపరుచును."**

**"నీ ప్రచారమును నేను భూమి అంచుల వరకు వ్యాపింపజేయుదును."**

**" చక్రవర్తులు నీ వస్త్రముల నుండి శుభములు పొందునట్లు నీకు శుభములు కలుగ జేయుదును."** అనే దైవవాణులతో కూడిన శుభవార్తలను ఇచ్చెను.

**ప్రత్యేక బోధనలు:-**

1) ధర్మము పేరుతో నేడు ఖడ్గయుద్ధము నిషేదించడమైనది. ఖడ్గపు యుద్ధము నేడు అవసరం లేదు, రచనలు, ఉపన్యాసాల ద్వార చేయు ధర్మయుద్ధమే నేడు అవసరం ఉన్నది.

2) యేసుక్రీస్తు సిలువపై మరణించలేదు. సిలువ మరణముతో రక్షించబడి ఈరాన్, అఫ్ఘనిస్తాన్ ల మార్గము ద్వారా కాశ్మీరుకు చేరుకున్నారు. తమ మిషన్ ప్రచారం తరువాత అక్కడే తుది శ్వాస విడిచారు. వారి సమాధి శ్రీనగర్ నగరంలో ఉన్నది.

3) శ్రీకృష్ణుడు, శ్రీరాముడు, బుద్ధుడు మహానీయులు, మహాత్ములు, వారు అల్లాహ్ ప్రవక్తలు. ధర్మస్థాపకులను, ధార్మిక గురువులను ఆదరించుట, గౌరవించుట ప్రతి వ్యక్తి కర్తవ్యము. ఇదే ఇస్లాం బోధించు బోధ.

4) హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అంతిమ ధర్మ శాసనము గల సందేశహరులు. వీర ఉఉసర్వ సందేశహరులలో , ప్రవక్తలలో గొప్పవారు, ఖాతమున్నబియ్యాన్.

5) హజ్రత్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆగమనంతో సువార్తవాణి అంతమొందలేదు. అల్లాహ్ తనని నిరూపించుకొనుటకు, అల్లాహ్ అతని మానవుని మధ్య సజీవ సంబంధమేర్పరచుటకు తమ అభిమాన దాసులతో మాటలాడును.

సువార్తవాణి పునరుత్థాన దినము వరకు కొనసాగును. కాని ఈ సువార్తను పొందుట ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల వినయంను విధేయతను అవలంభించు వారికే సాధ్యం.

6) అరబ్బి భాష ప్రపంచ భాషలన్నింటికి మూలము, కేంద్రము.

7)సిక్కుమత స్థాపకులు హజ్రత్ బాబానానక్ అల్లాహ్ దాసులు. వారు ఇస్లాం బోధనను బోధించేవారు.

**విశేషాంశాలు:-**

1) ప్రపంచము నందు ఖిలాఫత్ వ్యవస్థను కల్గినటు వంటి జమాఅత్ కేవలం అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ఒక్కటే గలదు. అహ్మదియ్య ముస్లిం జమాఅత్ స్థాపకుల మరణాంతరం వారి ఖలీఫాలు జమాఅత్ నేతృత్వ బాధ్యతలను నెరవేర్చుతున్నారు.

2) ప్రపంచంలో నివసించుతున్న అహ్మదీయులందరు ఖిలాఫత్ అనే ఆధ్యాత్మిక నేతృత్వములో నియమ నిబంధనలకు కట్టుబడి, ఒకే శరీర అవయవాలుగా కలిసి కట్టుగా ఉన్నారు.

3) ప్రపంచ వ్యాప్తముగా నియమ నిబంధనలను అనుసరించి ఇస్లాం ప్రచారంను కేవలం అహ్మదియ్య ముస్లిం జమాఅత్ మాత్రమే చేయుచున్నది. సుమారు అన్ని దేశాలలో ప్రచార కేంద్రములు స్థాపించబడినవి. రబ్వాహ్, ఖాదియాన్ ఇతర అనేక దేశాల కళాశాలలో విద్యను అభ్యసించిన మత ప్రచారకులు ప్రపంచ నలుమూలల వరకు ప్రచారము చేయుచున్నారు.

4) మత సామరస్యము, మానవ ఐక్యతను దృష్టియందుంచుకొని అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ప్రపంచ వ్యాప్తముగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గుణగణాల ప్రచార నిమిత్తము, మహా సభలు, సర్వధర్మ సమ్మేళనములను నిర్వహిస్తున్నది.

5) ఇస్లాం బోధనను అనుసరించి అహ్మదియ్య సంఘము ఆర్థిక, సామాజిక పథకములను ప్రపంచ వ్యాప్తముగా చేపట్టుచున్నది. నియమిత ప్రత్యేక చందాల ఆధారముగా కొనసాగే ఈ పథకము రోజు రోజుకు స్థిరపడుతూ అభివృద్ధి చెందుతున్నది. ఖలీఫాల పర్యవేక్షణలో ఒక ఆర్థిక సంస్థ (బైతుల్ మాల్) పని చేయుచున్నది.

6) ప్రపంచ వ్యాప్తముగా ఉన్నటు వంటి అహ్మదియ్య ముస్లిం జమాఅత్ యువకులకు " ఖుద్దాముల్ అహ్మదియ్య" వృద్ధులకు (40 సం॥ పైబడిన వారికి) "అన్సారుల్లాహ్ " మరియు బాలురులకు " అత్ఫాలుల్ అహ్మదియ్య " స్త్రీలకు " లజ్నా ఇమాఅల్లాహ్" బాలికల కొరకు " నాసిరాతుల్ అహ్మదియ్య " అనే ఉప శాఖల సంస్థలు స్థాపించబడి ఉన్నాయి.

7) జమాఅత్ సభ్యుల మధ్య తలెత్తిన సమస్యలను పరిష్కరించి హక్కుల పరిరక్షణ కొరకు అహ్మదియ్య జమాఅత్ నందు "దారుల్ ఖజా " అను ఒక న్యాయ వ్యవస్థను ఏర్పాటు చేయడమైనది. ఇందులో ఖలీఫాల గారి తీర్పుయే అంతిమ తీర్పుగా భావించబడుతుంది.

8) ప్రపంచములోని 100కు పైగా భాషలలో ఇస్లాం లిటరేచర్ ముద్రణ జరుగుచున్నది. ఒక ప్రసార సంస్థను కూడ జమాఅత్ నిర్వహిస్తున్నది. సత్యాన్వేషకులకై 24 గం॥ల ప్రసారములు గల ఒక టి.వి చానల్ ఎంటిఏ పేరుతో 1993 నుండి కొనసాగుచున్నది. ఒక అంతర్జాతీయ వెబ్‌సైట్ www.alislam.org ఏర్పాటు చేయడమైనది. 100 భాషలలో పవిత్ర ఖుర్ఆన్ ముద్రణ పథకములో భాగముగా నేటికి 74 భాషలలో ఖుర్ఆన్‌ను ముద్రించడమైనది. 10వేలకు పైగా మస్జిద్‌లను నిర్మించడం జరిగింది.

9) ఆసియా, ఆఫ్రీకా ఖండాలలోని పేద దేశాలలో అహ్మదియ్య ముస్లిం జమాఅత్ బాలబాలికలకు విద్యాబోధనలు చేపట్టడం కోసం వందలాది పాఠశాలలను నిర్మించినది, ఇంకా నిర్మిస్తూనే ఉన్నది. అదే విధముగా పేదలకు వైద్యమును అందించుటకు కూడ అనేక ఆసుపత్రులను నిర్మించినది. నేడు ఈ ఆసుపత్రులు వైద్య సేవలలో ప్రాచుర్యం పొందినందున సంపన్నులు కూడ వీటిలో చికిత్స పొందుతున్నారు.

10) మతవైరుధ్యము, అతివాద కార్యములను సంఘవిద్రోహ చర్యలకు అహ్మదియ్య జమాఅత్ దూరముగా ఉండడమే కాకుండా అటువంటి వాటిని తీవ్రముగా ఖండిస్తుంది కూడ.

నేడు అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ప్రపంచ పటంలోని 204 దేశాలలో స్థిరపడినది. అహ్మదియ్య ముస్లిం జమాఅత్ సభ్యులు ఆయా దేశాల పౌరసత్వ నియమాలను గౌరవిస్తూ, చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు దూరముగా ఉంటూ, శాంతియుతమైన జీవితమును గడుపుచున్నారు.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనము " దేశభక్తి విశ్వాసములోని భాగము" ప్రకారము పాలక ప్రభుత్వాల ఆదేశాలను పాటించుతూ, ప్రభుత్వ అధికారులకు విధేయులుగా ఉంటూ దేశ ప్రగతికి సహకరించుట అహ్మదియ్య ముస్లిం జమాఅత్ సభ్యుల ప్రత్యేకత.

అల్లాహ్ మార్గమువైపు ఆహ్వానించుటయే అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ముఖ్యోద్దేశము. అహ్మదియ్య జమాఅత్ అధినేతలు శాంతి నినాదంను ప్రవేశపెట్టినారు. " అందరిని ప్రేమించు - ఎవ్వరిని ద్వేషించకు " "మానవత్వం జిందాబాద్ " అను మరో నినాదంను కూడ అహ్మదియ్య జమాఅత్ ప్రపంచ నలుమూలలలో చాటుచున్నది.

# జుమా ప్రసంగము

ఉహద్ యుద్ధానికి సంబంధించి నేను మరికొన్ని సంఘటనలను అందజేస్తాను, దీని ద్వారా మహా ప్రవక్త యొక్క ఆదర్శవంతమైన జీవితాన్ని బాగా అర్థం చేసుకోవచ్చు.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉహుద్ అమరవీరుల కోసం ఈ క్రింది విధంగా ప్రార్థించారు: "ఓ అల్లాహ్! ఉహుద్ అమరవీరులను కోల్పోయిన వారి కోసం మంచి శ్రేయోభిలాషులను సృష్టించుము.

'ఓ అల్లాహ్ ! ఉహుద్‌లో మరణించిన వారి కోసం మంచి శ్రేయోభిలాషులను ఏర్పాటు చేయుము." దీని ద్వారా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాలో ప్రవేశించడానికి ముందే ఉహుద్‌లో వీరమరణం పొందిన వారి కుటుంబీకులు, బంధువు మిత్రులను ఓదార్చడం మరియు సానుభూతి వ్యక్తం చేయడం జరిగిందనే విషయం తెలుస్తుంది

"ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం మదీనాలోకి ప్రవేశించినప్పుడు, తమ గాయాల కారణంగా వారు (స) బలహీనతను భవించారు. అందుచేతనే సహచరులు హుజూర్ (స)కు మద్దతునిస్తూ ఒంటె నుండి క్రిందికి దించారు. మగ్రిబ్ నమాజు సమయం కావడంతో వారు (స) నమాజు చేసి ఇంటికి వెళ్లారు. మదీనాకు చెందిన మహిళలకు యుద్ధంలో వీరమరణం పొందిన వారి బంధువుల వార్త చేరింది. దీంతో వారు ఏడవడం ప్రారంభించారు. స్త్రీలు విలపించడంను విన్నప్పుడు హుజూర్ (స) ముసల్మానుల బాధలు గుర్తుకువచ్చాయి. ఫలితముగా వారు (స) కన్నీళ్ళు పెట్టుకున్నారు.

ఉహుద్ యుద్ధానికి సంబంధించిన సంఘటనలు ఇక్కడితో ముగిశాయి. ఇప్పుడు, నేను షవ్వాల్ 3 హిజ్రిలో జరిగిన హమ్రాఉల్-అసద్ పేరుతో పిలువబడే మరొక యుద్ధం గురించి మాట్లాడతాను. ఈ యుద్ధంను వాస్తవానికి ఉహుద్ యుద్ధంలో భాగం మరియు దాని వాస్తవ ముగింపుగా చెప్పుకోవచ్చును. హమ్రాఉల్-అసద్ యుద్ధం నుండి సంభవించిన ఫలితాల వెలుగులోనే ఉహుద్ యుద్ధంలో ముస్లింలు నిజమైన విజేతలుగా పరిగణించబడ్డారు.

ప్రపంచ యుద్ధం యొక్క జ్వాలలను మరింత పెంచాలని కోరుకునే ఈ ప్రపంచ నాయకులకు సర్వశక్తిమంతుడైన అల్లా జ్ఞానాన్ని ప్రసాదించుగాకా!. అల్లాహ్ తాలా ముస్లిం సమాజానికి కూడ జ్ఞానం మరియు అంతర్దృష్టిని ప్రసాదించుగాకా!. మరియు ముస్లింలు తమను తాము రక్షించుకోవడానికి మరియు వివేకంతో వ్యవహరించడానికి వారిని ఏకం చేయడానికి వీలు కల్పించుగాకా!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 19 ఏప్రిల్ 2024, (19 షహాదత్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

ఉహద్ యుద్ధానికి సంబంధించి నేను మరికొన్ని సంఘటనలను అందజేస్తాను, దీని ద్వారా మహా ప్రవక్త యొక్క ఆదర్శవంతమైన జీవితాన్ని బాగా అర్థం చేసుకోవచ్చు.

హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజి ఇలా తెలియజేసారు, "హజ్రత్ అబ్దుల్లా బిన్ అమర్ రజి మరణించినప్పుడు, అతను ఇంకా అప్పుల్లో ఉన్నాడు. నేను మహా ప్రవక్తతో " మీరు 'దయచేసి పరిస్థితి రుణదాతలకు వివరించండి, తద్వారా వారు అతని రుణాన్ని కొంతవరకు తగ్గించుకుంటారు." అని విన్నవించుకుంటూ సహాయాన్ని కోరినాను. అందుకు మహా ప్రవక్త (స) వారికి నచ్చజెప్పారు. కాని వారు అప్పును తగ్గించుటకు ఏ మాత్రం సుముఖతను చూపలేదు. అందువలన ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం నాతో ఇలా అన్నారు, 'మీరు వెళ్లి మీ వద్ద ఉన్న వివిధ రకాల ఖర్జూరాలను వేరు చేయండి. మరల ఇలా అన్నారు. అజ్వా ఖర్జూరములను వేరు చేయుము, అదే విధముగా ఇజ్ఖ్ బిన్ జైద్ ఖర్జూరములను వేరు చేయుము. అందుకే, నేను వారు ఆదేశించినట్లు చేసాను మరియు ప్రవక్త (స) తెలియజేసాను. మహా ప్రవక్త వచ్చి ఆ ఖర్జూరాల కుప్పల మీద లేదా మధ్యలో కూర్చున్నారు. దీనిని అనుసరించి, 'వాటిని కొలిచి, ఆ వ్యక్తులకు పంపిణీ చేయండి' అని ప్రవక్త చెప్పారు. నేను ఆ వ్యక్తులకు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించే వరకు ఆ ఖర్జూరములను కొలిచి వారికి పంపిణీ చేసాను. అయినప్పటికీ, నా దగ్గర ఇంకా ఖర్జూరములు మిగిలి ఉన్నాయి మరియు అవి ఏమాత్రం తగ్గనట్లుగా ఉన్నాయి.

**(సహి బుఖారి, కితాబుల్ బుయూ, బాబ్ కీల అలల్ బాఇఅ వల్ ముఅతీ హదీస్ 2127)**

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉహుద్ అమరవీరుల కోసం ఈ క్రింది విధంగా ప్రార్థించారు: "ఓ అల్లాహ్! ఉహుద్ అమరవీరులను కోల్పోయిన వారి కోసం మంచి శ్రేయోభిలాషులను సృష్టించుము. హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి దీనికి సంబంధించిన వివరాలను పేర్కొంటూ హజ్రత్ ముఆజ్ రజి గారి వృద్ధ మరియు బలహీనమైన దృష్టిగల తల్లిని గూర్చి ప్రస్తావించాడు - ఇది ఇంతకుముందు ప్రస్తావించబడింది - మమా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల తనకున్న ప్రేమతో మదీనాను విడిచిపెట్టింది. నేను చెప్పినట్లు, దీనికి సంబంధించిన వివరాలు ఇంతకు ముందు జుమా ప్రసంగంలో చెప్పబడ్డాయి. ఈ వివరాలను పేర్కొన్న తర్వాత, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా పేర్కొన్నారు. "మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన గుర్రాన్ని ఆపి వృద్ధురాలిని చూస్తూ, ఆమె కుమారుని వీరమరణం పట్ల ఆమెకు తన సంతాపాన్ని తెలియజేశారు." హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా పేర్కొన్నారు. "ఈ సంఘటనల గురించి ఆలోచించండి!. ఎవరైనా బాధకు గురైనచో వారి పట్ల సానుభూతి చూపు విషయంలో మహా ప్రవక్త ఎంత శ్రద్ధగా ఉన్నారో గమనించండి. ఆ తర్వాత, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ఆ వృద్ధురాలితో ఇలా అన్నారు: నీకు శుభవార్త! మరియు ఈ యుద్ధంలో వీరమరణం పొందిన వారి బంధువులందరికి కూడ ఈ శుభవార్తను వినిపించుము.

అనగా "ఈ రోజు అమరులైన మన వారినందరినీ, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ స్వర్గంలో ఒకచోట ఏకం చేశాడు. అందుకు వారందరూ సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను "ఓ అల్లాహ్! మా వెనకాల ఉన్నటు వంటి కుటుంబీకులకు నీవే శ్రేయోభిలాషిగా ఉండుము." అని ప్రార్థించారు.

ఈ శుభవార్తను తెలియజేసిన తరువాత మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి

వసల్లం స్వయముగా ఇలా ప్రార్థించారు, 'ఓ అల్లాహ్ ! ఉహుద్‌లో మరణించిన వారి కోసం మంచి శ్రేయోభిలాషులను ఏర్పాటు చేయుము." దీని ద్వారా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాలో ప్రవేశించడానికి ముందే ఉహుద్‌లో వీరమరణం పొందిన వారి కుటుంబీకులు, బంధువు మిత్రులను ఓదార్చడం మరియు సానుభూతి వ్యక్తం చేయడం జరిగిందనే విషయం తెలుస్తుంది. నిజానికి వారు (స) కూడ వ్యక్తిగతంగా గాయపడ్డారు. మహా ప్రవక్తకు అత్యంత ప్రియమైన బంధువులు అమరులయ్యారు, మరియు ప్రవక్త (స) గారి అత్యంత ప్రియమైన సహచరులు అమరవీరులయ్యారు, అయినప్పటికీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అడుగడుగునా ఎదురుపడిన మదీనా ప్రజలను ఓదార్చుతూ వచ్చారు. వారికి తన సొంత నొప్పిని గురించి కనీసం ఆందోళన కూడ లేదు. తమ బాధను, తమ దు:ఖాన్ని, తమ కష్టాల సమయంలో ఇతరుల పట్ల సానుభూతి చూపగల వారు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తప్ప మరెవరూ ఉండలేరు. అటువంటి సమయంలో, వారు ఇతరుల పట్ల సానుభూతిని చూపు విషయాన్ని ప్రక్కన పెట్టినచో కనీసం వారు ఇతరులతో మాట్లాడటానికి కూడా సిద్ధంగా ఉండరు.

**(సేకరణ: మసాయబీకే నీచే బర్కతోషకే ఖజానే మఖ్ఫీ హోతే హైం. అన్వారుల్ ఉలూమ్, సంపుటి 19, పుజ 57-58)**

మరల మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక అమరవీరుడి భార్య కోసం చేసిన ప్రార్థన గురించి కూడ గలదు. ఆ ప్రార్థన ఏమిటంటే, "సర్వశక్తిమంతుడైన దేవుడు నిన్ను చూసుకోవడానికి మీ భర్త కంటే మెరుగైన వ్యక్తిని మీకు ప్రసాదించాలని నేను ప్రార్థిస్తున్నాను." ఈ దుఆను గూర్చి వివరిస్తూ, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా వ్రాశారు: "ఉహుద్ యుద్ధం నిజంగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సహనాన్ని పరీక్షించేదిగా మారింది. ఈ యుద్ధంనకు ముందు ఎన్నడు కూడ మహా ప్రవక్త (స) పై హత్యాయత్నపు దాడి జరగలేదు. కాని ఈ ఉహద్ యుద్ధంలో కేవలం హత్యాయత్నపు దాడి మాత్రమే జరుగడం కాకుండా, హుజూర్ (స) గారి కొన్ని దంతాలు కూడ విరిగిపోయాయి. మహా ప్రవక్త (స) ఈ యుద్ధంలో కేవలం గాయపడడమే కాకుండా మహా ప్రవక్త (స) గాయాల కారణంగా అపస్మారక స్థితిలోకి వెళ్ళినప్పుడు శత్రువులు మహా ప్రవక్త (స)పై పడి ఉన్న మహా ప్రవక్త (స)గారి అనుచరుల పై నుండి వారి శరీరాలను త్రొక్కుకుంటూ వెళ్ళిపోయారు. మహా ప్రవక్త (స) జీవితంలో ఇలాంటి గందరగోళ స్థితిని చూడటం ఇదే మొదటిసారి. అయినా కూడ ఈ యుద్ధంలో మహా ప్రపక్త (స) ప్రదర్శించిన అద్భుతమైన సంకల్పం మరియు ఉన్నతమైన నైతిక ప్రమాణాలను మనం చూడవచ్చును. తన ప్రజల పట్ల గొప్ప సానుభూతి మరియు కరుణను వ్యక్తపరిచారు. ఈ యుద్ధం ద్వారా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం గారి సుగుణాలు ఎంతటి ఉన్నత స్థాయిలో ఉన్నాయో కూడ మనకు తెలుస్తుంది. అదే విధముగా అనుచరులు ఈ యుద్ధంలో చేసిన సాటిలేని త్యాగాలను గూర్చి కూడ తెలుస్తుంది. " హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా తెలిపారు. "నేను ఇప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధం నుండి మదీనాకు తిరిగి వస్తున్న సమయం గురించి మాట్లాడుతున్నాను. యుద్ధం ముగిసిన తరువాత ప్రవక్త (స) మదీనాకు తిరిగి వస్తున్నారు. ఒకవైపు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం మరణించారనే పుకారు విన్న మదీనాలోని స్త్రీలు ఆందోళనకు గురైనారు. కాని మరోవైపు మహా ప్రవక్త (స) మదీనాకు వస్తున్నారనే విషయాన్ని తెలుసుకొని ప్రవక్త (స)ను స్వాగతించడానికి మదీనా పొలిమెరలకు పరుగు తీశారు. ఈ స్త్రీలలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరదలు జైనబ్ బిన్త్ జహష్ రజి కూడా ఉన్నారు, ఆమె తన సన్నిహిత కుటుంబ సభ్యులలో ముగ్గురిని యుద్ధంలో కోల్పోయింది."

ఈ సంఘటనలో అన్వర్-ఉల్-ఉలమ్‌లో నమోదు చేయబడిన పేరులో తప్పు ఉందని లేదా దానిని లిఖించిన వ్యక్తి తప్పుగా లిఖించి ఉండవచ్చును లేదా బహుశా హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఈ విధంగానే చెప్పి ఉండవచ్చని నేను ఇక్కడ స్పష్టం చేస్తాను. ఎందుకనగా హజ్రత్ జైనబ్ బిన్త్ జహష్ రజి వాస్తవానికి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి శుభప్రదమైన శ్రీమతి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి మరదలు పేరు హమ్నా బిన్త్ జహష్ రజి. వీరు హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి గారి శ్రీమతి. ఏది ఏమైనా ఈ పొరపాటు ఎక్కడ జరిగినా నేను సరిదిద్దుకుంటూ ముందుకు సాగుతు ఉంటాను. వారి సరైన పేరు హమ్నా.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని చూడగానే " మీ మృతుడి పట్ల సానుభూతిని వ్యక్తపర్చుము " అని అన్నారు. (ఇది అరబికి చెందిన ఒక సామెత. దీని అర్థమేమనగా నేను మీ ఫలాన వ్యక్తి మృతి చెందాడు అనే విషయాన్ని తెల్పుచున్నాను. ) అందుకు హమ్నా బిన్త్ జహష్ రజి ప్రతిస్పందిస్తూ, 'ఓ అల్లాహ్ యొక్క ప్రవక్త! నేను ఎవరి కోసం బాధపడాలి?' అని అడిగారు. అప్పుడు మహా ప్రవక్త, 'మీ మామ, హంజా, వీరమరణం పొందారు." అని తెలిపారు. "ఇది విన్న హజ్రత్ హమ్నా రజి ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్ అని పలికారు. మరల ఇలా పలికారు. అల్లాహ్ వారి స్థాయిని స్వర్గంలో ఉన్నతీకరించుగాక!. వారు చాలా గొప్ప మరణాన్ని పొందారు. ఆ తర్వాత, మహా ప్రవక్త (స) ఆమెతో, 'హమ్నా, మరొక వ్యక్తి విషయంలో విచారం వ్యక్తం చేయుము' అని అన్నారు. అందుకు "హజ్రత్ హమ్న రజిఇలా అడిగారు 'ఓ అల్లాహ్ యొక్క ప్రవక్త!, నేను ఎవరి కోసం బాధపడను?'. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సమాధానమిచ్చారు, 'మీ సోదరుడు అబ్దుల్లా బిన్ జహష్ రజి కూడా అమరుడయ్యాడు.' ఇది విన్న హజ్రత్ హమ్న రజి ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్ అని పలికారు. ఆపై ఇలా అన్నారు. అన్ని ప్రశంసలు అల్లాహ్‌కే చెందుతాయి. నా సోదరుడు నిజంగా ఒక గొప్ప మరణం పొందాడు. ఆ తర్వాత, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆమెతో, 'హమ్నా, మరొక వ్యక్తి పట్ల విచారం వ్యక్తం చేయుము' అని అన్నారు. అందుకు "హజ్రత్ హమ్నా రజి. 'ఓ అల్లాహ్ యొక్క ప్రవక్తా! నేను ఎవరి కోసం బాధపడాలి?' అని అడిగారు. అప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు, 'మీ భర్త కూడా అమరుడయ్యాడు.' ఇది విన్న హజ్రత్ హమ్నా రజి కళ్ళు కన్నీళ్లతో నిండిపోయాయి మరియు ఆమె తన ప్రగాఢ సానుభూతిని "అయ్యో! ఎంత ఘోరం జరిగింది." అనే మాటలతో వ్యక్తపరిచింది. "ఇది చూసిన మహా ప్రవక్త ఇలా అన్నారు 'భార్యాభర్తల మధ్య ఉన్న సంబంధం ఎంత ప్రగాఢమైనదో చూడండి. నేను హమ్నాకు ఆమె మేనమామ మరణాన్ని తెలియజేసినప్పుడు, ఆమె ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్ అని మాత్రమే పలికింది. మరల ఆమె సోదరుడు కూడ వీరమరణంను గూర్చి నేను ఆమెకు చెప్పినప్పుడు, ఆమె మళ్లీ ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్ అని పలికారు. కానీ తన భర్త అమరవీరుడయ్యాడని నేను ఆమెకు చెప్పినప్పుడు, ఆమె వేదనతో నిట్టూర్చింది మరియు తన తీవ్రమైన బాధను వ్యక్తం చేసింది. ఆమె తన కన్నీళ్లను ఆపుకోలేక ఆందోళన చెందింది.' మరల ప్రవక్త (స) ఇలా తెలిపారు. "ఇలాంటి క్షణాలలో, ఒక స్త్రీ తన దగ్గరి బంధువులు మరియు రక్త సంబంధీకుల గురించి మరచిపోతుంది. ఆమెకు ప్రేమగల భర్తయే గుర్తుంటాడు. ఆ తరువాత హుజూర్ (స) హజ్రత్ హమ్నా రజిను ఇలా అడిగారు. " నీవు నీ భర్త మరణవార్తను విన్నప్పుడు అయ్యో! ఎంత ఘోరం జరిగింది. అని ఎందుకు పలికావు?. అందుకు ఆమె స్పందిస్తూ, 'ఓ అల్లాహ్ యొక్క ప్రవక్తా! , ఆ సమయంలో నాకు అతని కుమారులు గుర్తుకు వచ్చారు, వారిని ఎవరు చూసుకుంటారు? అని నేను ఆ క్షణంలో చింతించాను" అని సమాధానం ఇచ్చారు. అప్పుడు "మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ఇలా సమాధానమిచ్చారు,

'ఆ పిల్లల విషయంలో నీ భర్త కంటే మెరుగైన శ్రద్ధ వహించగల వ్యక్తిని నీకు ప్రసాదించాలని నేను అల్లాహ్ తాలాతో ప్రార్థిస్తున్నాను.'.

మొత్తానికి ప్రవక్త (స) దుఆ ఫలితముగా హమ్నా రజి గారి వివాహం హజ్రత్ తల్హా రజితో జరిగింది. వారి ఇరువురికి ముహమ్మద్ బిన్ తల్హా రజి జన్మించాడు. కాని చరిత్రను చూసినచో తెలియునదేమనగా, తన మొదటి వివాహం వలన ఆమెకు జన్మించిన హమ్నా పిల్లల పట్ల హజ్రత్ తల్హా రజి చూపినంత ప్రేమ మరియు ఆప్యాయతను తన సొంత కొడుకు ముహమ్మద్‌పై చూపించలేదని చరిత్రకారులు నమోదు చేశారు. పిల్లలను హజ్రత్ తల్హా రజి కంటే ఎక్కువ ప్రేమగా చూసుకునే వ్యక్తి మరొకరు ఎవ్వరు లేరని ప్రజలు చెప్పుకునేవారు. ఇది మహా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రార్థనల ఫలితం."

**(మసాయబీకే నీచే బర్కతోంకే ఖజాయిన్ మఖ్ఫీ హోతే హైం, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 19, పేజి 55-57)(ఉసదుల్ ఘాబా, సంపుటి 7, పేజి 71, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)**

మరల హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఈ సంఘటనను ఈ క్రింది విధంగా వివరించారు. "మహా ప్రవక్త (స) హజ్రత్ హమ్నా బిన్త్ జహష్ రజి విషయంలో తన సంతాపాన్ని తెలియజేసినారు. ఆపై ఇలా అన్నారు. 'భార్యాభర్తల మధ్య ప్రేమ ఎంత గాఢముగా ఉంటుందో చూడండి'. దీని అర్థమేమనగా, పురుషులు తమ భార్యలను సముచితమైన ప్రేమ మరియు గౌరవంతో చూడాలి. "ఇది పురుషులందరికీ ఒక సాధారణ బోధన. వారు తమ భార్యలతో సముచితముగా వ్యవహరించాలి. "చిన్న చిన్న విషయాలకే వారిని కొట్టడం, తిట్టడం చేయకూడదు.

” అటువంటి పురుషులు తమ భార్యలను కొట్టడానికి అనుమతి ఉన్నదని సాకులు చెబుతుంటారు. నేటికీ, ఇలానే కొనసాగుతుంది. భార్యలను ప్రేమతో, గౌరవంతో చూడాలి. మరల ఇలా తెలిపారు. “వారి భార్యలు తమ స్వంత కుటుంబ సభ్యులను విడిచిపెట్టి తమ భర్తలతో కలిసి జీవిస్తున్నప్పుడు న్యాయంపరంగా చూసినచో వారిని గౌరవించాలి. అంతేగాని మాట మాటకు వారితో తగాద పడడం సరికాదు. హుజూర్ (స) ఈ వాక్యమును పలుకడం ద్వారా ఒకవైపు హజ్రత్ హమ్నా రజి పట్ల సానుభూతిని చూపుతూ, ఓదారుస్తూ, మరోవైపు పురుషులందరూ తమ భార్యలతో ప్రేమగా మరియు దయతో వ్యవహరించాలని ఆజ్ఞాపించారు.” **(మసాయిబ్ కే నీచే బర్కతోన్ కే ఖజానే మఖ్ఫీ హోతే హై, అన్వర్-ఉల్-ఉలుమ్, వాల్యూం. 19, పేజీలు. 60)** మహా ప్రవక్త (స) యొక్క ప్రతి ప్రకటనలో, ఒక పాఠం ఉంటుంది. మనం శ్రద్ధగా విని, లోతుగా ఆలోచిస్తే, దైవ ప్రవక్త (స) యొక్క ప్రకటన కేవలం ఆయన ఎవరితో మాట్లాడాడో వారికి సంబంధించినది కాదని స్పష్టమవుతుంది. పైగా అందులో మనలో ప్రతి ఒక్కరికి ఒక హితబోధ ఉన్నదని తెలుస్తుంది.

మరల మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం ప్రజల మనోభావాలను మరియు అభిప్రాయాలను ఎంతగా గౌరవించేవారో తెలుపునట్టి జీవిత అంశాన్ని ప్రస్తావించుతూ

హజ్రత్ ముస్లెహ్-ఎ-మౌవూద్ రజి ఇలా పేర్కొన్నారు. “ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం మదీనాలోకి ప్రవేశించినప్పుడు, తమ గాయాల కారణంగా వారు (స) బలహీనతను భవించారు. అందుచేతనే సహచరులు హుజూర్ (స)కు మద్దతునిస్తూ ఒంటె నుండి క్రిందికి దించారు. మగ్రిబ్ నమాజు సమయం కావడంతో వారు (స) నమాజు చేసి ఇంటికి వెళ్లారు. మదీనాకు చెందిన మహిళలకు యుద్ధంలో వీరమరణం పొందిన వారి బంధువుల వార్త చేరింది. దీంతో వారు ఏడవడం ప్రారంభించారు. స్త్రీలు విలపించడంను విన్నప్పుడు హుజూర్ (స) ముసల్మానుల బాధలు గుర్తుకువచ్చాయి. ఫలితముగా వారు (స) కన్నీళ్ళు పెట్టుకున్నారు. ఆపై వారు (స) ఇలా అన్నారు. **లాకిన్ హమ్జత ఫలా బవాకియలహు.** అనగా మా పిన్నాన్న మరియు క్షీరసోదరుడైన హంజా కూడ వీరమరణం పొందాడు. కాని అతని గూర్చి ఏడ్చువారు ఎవ్వరు లేరే?. ఇది విన్న సహచరులు, మహా ప్రవక్త (స) యొక్క మనోభావాలను మరియు భావోద్వేగాలను నెరవేర్చాలని తపించిపోయే మరియు ఏ చిన్న భావాలను లేదా చిన్నపాటి ఉద్వేగం కూడ నెరవేరకుండా మిగిలిపోకూడదని భావించే సహచరులు తమ ఇళ్ళవైపు పరిగెత్తి, తమ భార్యల దగ్గరికి వెళ్ళి, ‘ఇక మీ స్వంత బంధువుల మీద విలపించడం ఆపండి. మమా ప్రవక్త (స) ఇంటికి వెళ్లి హంజా రజిను గూర్చి ఏడ్వండి అని ఆదేశించారు. “ఆ సమయంలో, మహా ప్రవక్త (స) మదీనా చేరుకున్నప్పుడు అలసిపోయినందున, వారు (స) విశ్రాంతి తీసుకోవడానికి వెళ్ళారు. హజ్రత్ బిలాల్ రజి ఇషా కోసం అజాన్ ఇచ్చాడు, కానీ ప్రవక్త (స) అలసిపోయారని ఊహించిన వారు, హుజూర్ (స)ను నిద్ర నుండి లేపలేదు. రాత్రి మూడవ వంతు గడిచిన తరువాత, హజ్రత్ బిలాల్ రజి హుజూర్ (స)ను ఇషా నమాజు కోసం నిద్ర లేపారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మేల్కొని చూడగా, ఆ సమయంలో మహిళలు మహా ప్రవక్త (స) ఇంట్లో హజ్రత్ హంజా (రజి)ను గురించి విలపిస్తూనే ఉన్నారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ‘ఏం జరుగుతోంది?’ అని అడిగారు, అందుకు అనుచరులు “ఓ అల్లాహ్ ప్రవక్తా! హజ్రత్ హంజా రజి మరణంపై మదీనా మహిళలు విలపిస్తున్నారు’ అని బదులిచ్చారు. హుజూర్ (స) ఇలా అన్నారు. అల్లాహ్ తాలా మదీనా మహిళలను కరుణించుగాకా!. వారు నా పట్ల సానుభూతిని వ్యక్తం చేశారు.’ మరల ఇలా అన్నారు. అన్సార్లకు నాపై ఎంతో ప్రేమ ఉందని నాకు ముందే తెలుసు’. మరల ఇలా తెలిపారు. ఇలా ఏడవడం అల్లాహ్ తాలాకు ఏ మాత్రం ఇష్టం ఉండదు. అందుకు అనుచరులు ఇలా విన్నవించుకున్నారు. “ఓ అల్లాహ్ ప్రవక్త!, ఇది మన జాతికి చెందిన ఆచారం, మేము ఈ విధంగా ఏడవకపోతే, మన భావోద్వేగాలు చెదిరిపోలేవు.” హుజూర్ (స) ఇలా అన్నారు, ‘నేను మిమ్మల్ని ఏడ్వకుండా నిరోధించను, కానీ మహిళలు అలా చేయకూడదు. వారు తమను తాము ముఖం మీద కొట్టుకోకూడదని లేదా తమ జుట్టును లాగుకోవద్దని చెప్పబడింది. ” వారు ఏడుస్తున్నప్పుడు తమను తాము బాదుకునేవారు, జుట్టును లాగుకోవద్దు, మొఖముపై కొట్టుకోవద్దు. “తమ బట్టలు తామే చించుకుంటారు. ఒకవేళ వారికి బాధ వలన ఏడుపు వచ్చినచో ” సహజంగా వారికి బాధ వలన దు:ఖం వచ్చినచో “ నిస్సందేహముగా ఏడువవచ్చును. ఈ విషయాల ద్వారా కూడ మహా ప్రవక్త (స) యొక్క సుగుణాలను గూర్చి మనకు తెలుస్తుంది. వారు (స) గాయపడినప్పటికీ మరియు బాధలో ఉన్నప్పటికీ, వారు (స) ప్రజల మనోభావాలు మరియు భావోద్వేగాల పట్ల చాలా శ్రద్ధ చూపించేవారు.

**(మసాయబ్కే నీచే బర్కతోంకే ఖజాయిన్ మఖ్ఫీ హోతే హైం, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 19, పేజి 58-59)**

మరల హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఈ సంఘటనను భిన్నమైన పద్ధతిలో వివరించారు. “మదీనాలోని స్త్రీలు తమ మరణించిన వారి గురించి విలపించడాన్ని మరియు రోదించడాన్ని మహా ప్రవక్త చూసినప్పుడు, ముహాజిరిన్ మరియు హజ్రత్ హంజా రజి బంధువులు ఇక్కడ మదీనాలో తమకు ఎవరు లేరని భావిస్తారని ఆలోచించిన మహా ప్రవక్త (స) వారి భావాలను పరిగణనలోకి తీసుకుని, ఇలా అన్నారు: ‘హంజా గురించి ఏడ్చేవారు ఎవరూ లేరా?. ఆ తర్వాత, మదీనాలోని స్త్రీలు హజ్రత్ హంజా రజి మరణం గురించి విలపించడం ప్రారంభించినప్పుడు, హుజూర్ (స) ఈ పద్ధతిలో విలపించడం సరైనదికాదు అని అలా విలపించడాన్ని నిషేధించారు. దీని ద్వారా తెలియునదేమనగా, “వాస్తవానికి, ఒకవేళ మహా ప్రవక్త (స) హజ్రత్ హంజా మరణంపై ప్రజలు విలపించాలని భావించినట్లయితే, వారు (స) దానిని తరువాత నిషేధించేవారు కారు. హజ్రత్ హంజా రజి మరణం పట్ల ఎవరూ ఏడవకపోవడం పట్ల హుజూర్ (స) విచారం వ్యక్తం చేసినప్పుడు, ఆ సమయంలో కూడ హుజూర్ (స) ఇతరులను ఓదార్చడానికి మాత్రమే ప్రయత్నించారు. ఆ తరువాత హుజూర్ (స) విలపించేవారిని నిషేధించినప్పుడు, ఆ సమయంలో కూడ వారు (స) ఇతరులను ఓదార్చడానికి మాత్రమే ప్రయత్నించారు. ఎందుకంటే వారు (స) ఆ స్త్రీలను విలపించకుండా మరియు కేకలు వేయకుండా ఆపారు. ఆపై వారు (స) తన పట్ల సానుభూతిని వ్యక్తం చేశారని అన్నారు. ‘అన్సార్లు నా పట్ల చాలా సానుభూతి చూపుతారని నాకు ముందే తెలుసు.’ అని కూడ అన్నారు. ఇలా చెప్పడంలో హుజూర్ (స) ఆంతర్యమేమనగా, విలపించడాన్ని నిషేధించినందుకు వారు బాధపడకూడదని కోరుకున్నారు. ఈ విధానంలో వారు (స) వారిని అడ్డుకున్నారు. పైగా వారికి కృతజ్ఞతలు కూడా తెలిపారు. అంతటి సున్నితమైన క్షణాలలో ఇంతటి గొప్ప మరియు వైభవోపేతమైన విధానమును అనుసరించడం మనకు ఎంత అద్భుతముగా కనిపిస్తుందో చూడండి. ఒకవైపు సన్నిహితులు మరియు ప్రియమైన బంధువులు చంపబడినారు. మరోవైపు స్వయముగా గాయాలతో బాధపడుతున్నారు. ఇటువంటి సున్నితమైన సమయంలో, అంతకు మించి రాబోయే రోజులలో ఇంకా ఆపదలు ఎదుర్కొవలసి ఉందని తెలిసి కూడ మహా ప్రవక్త (స) ప్రదర్శించినట్లుగా ఇలాంటి ఆదర్శాన్ని మరెవ్వరు కూడ ప్రదర్శించలేరు.

**(మసాయబ్కే నీచే బర్కతోంకే ఖజాయిన్ మఖ్ఫీ హోతే హైం, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 19, పేజి 60-61)**

చరిత్ర పుస్తకాలలో ఉహద్ యుద్ధంలో తమ ఖడ్గాల హక్కును చెల్లించిన అనుచరులు రిజ్వానుల్లాహ్ అజ్మయీన్‌ల ప్రస్తావన కూడ గలదు. “దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం తన ఇంట్లోకి ప్రవేశించినప్పుడు, తన ఖడ్గాన్ని తన కుమార్తె హజ్రత్ ఫాతిమా రజికు అందజేసి ఇలా అన్నారు. **ఇఘ్సిలి అన్ హాజ దమహు యా బునయ్యతు ఫవల్లాహి లఖద్ సదఖనీల్ యౌమ.** “ఓ నా ప్రియమైన కుమార్తె, ఈ ఖడ్గము నుండి రక్తాన్ని కడగాలి. అల్లాహ్ ప్రమాణం! ఈ రోజు, ఈ ఖడ్గం నిజంగా న్యాయం చేసింది.” అప్పుడు హజ్రత్ అలీ రజి కూడా తన ఖడ్గాన్ని హజ్రత్ ఫాతిమా రజికు అందజేస్తూ, “ఈ ఖడ్గము నుండి కూడ రక్తాన్ని కడగాలి” అని చెప్పాడు. ఈ సమయంలో, మహా ప్రవక్త పలికిన పదాలనే వారు రజి పలికారు. “నేను అల్లాహ్‌పై ప్రమాణం చేస్తున్నాను, ఈ రోజు ఈ ఖడ్గం అద్భుతంగా చేసింది.” ఇది విన్న దైవ ప్రవక్త ఇలా అన్నారు: **ల ఇన్ కున్‌త సదఖ్‌తల్ యౌమల్ ఖితాల లఖద్ సదఖ మఅక సహ్‌లుబ్‌ను హునైఫిన్ వ అబూ దుజానత.** “ఈ రోజు మీరు యుద్ధంలో రాణించినట్లయితే, మీతో పాటు, సహల్ బిన్ హునైఫా మరియు అబూ దుజనా రజిలు కూడా అద్భుతమైన ధైర్యాన్ని ప్రదర్శించారు.”

మరొక కథనంలో, మహా ప్రవక్త (స) ఇలా చెప్పినట్లు ప్రస్తావించబడింది, “మీరు అద్భుతమైన ఖడ్గవిద్యను ప్రదర్శిస్తే, సహల్ బిన్ హునైఫా రజి, అబూ దుజనా రజి, అసిమ్ బిన్ సాబిత్ రజి, మరియు హరిత్ బిన్ సిమ్మ రజిలు కూడా అద్భుతమైన ధైర్యాన్ని ప్రదర్శించారు.”

**(దాయిరా మారీఫ్ సిరత్ ముహమ్మద్ (స), సంపుటి 7, పేజి 62, ప్రచురణ బజ్మ్-ఇ-ఇక్బాల్)**

హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా పేర్కొన్నారు:“హజ్రత్ అలీ రజి ఉహుద్ నుండి తిరిగి వచ్చినప్పుడు, వారు తన ఖడ్గాన్ని హజ్రత్ ఫాతిమ రజికు ఇచ్చి, ‘ఈ ఖడ్గాన్ని శుభ్రం చేయు, ఎందుకంటే ఇది చాలా గొప్పగా ఉపయోగ పడింది అని అన్నట్లు చరిత్ర గ్రంథాలలో లిఖించబడింది. హజ్రత్ అలీ రజి మాటలు

వింటున్న రసూలుల్లాహు సల్లల్లాహు అలైహి వసల్లం వారితో ఇలా అన్నారు. 'ఓ అలీ! మీ ఖడ్గము మాత్రమే గొప్ప సేవ చేయలేదు, మీతోపాటు మీ సోదరుల ఖడ్గాలు కూడ చాలా అద్భుతాలను చూపించాయి.' హుజూర్ (స) ఆరు నుండి ఏడుగురు సహచరులకు పేరు ను ప్రస్తావించుతూ ఇలా అన్నారు. 'వారి ఖడ్గాలు కూడ మీ ఖడ్గం కంటే తక్కువేమి ప్రదర్శించలేదు. మొత్తానికి హుజూర్ (స) తన అల్లుడి మాటల వలన ఏ ఇతర సహచరుల మనస్సు నిరుత్సాహ పడకూడదని భావించారు. దీని ద్వారా తెలియునదేమనగా, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చాలా చిన్న చిన్న విషయాలపై కూడా శ్రద్ధ వహించేవారు. ఉహుద్ యుద్ధం అనేది శాశ్వత ప్రభావాన్ని చూపిన ఒక ప్రధాన సంఘటన అయినప్పటికి ఈ ఫలితంగా శత్రువులు ఎక్కడ విర్రవీగుతారో అని, లేదా రాబోవు రోజులలో పరిస్థితులు ఎలా ఉంటాయో తెలియని అనిశ్చిత స్థితి ఉన్నప్పుడు, ఇటువంటి చిన్న చిన్న విషయాలను ఎవరూ పట్టించుకోకపోవచ్చు, కాని మహా ప్రవక్త (స) ప్రతి ఒక్కరి పట్ల సానుభూతిని చూపుతూ, అందరిని ప్రోత్సాహిస్తుండేవారు.

**(మసాయిబ్ కే నీచే బర్కతోన్ కే ఖజానే మఖ్ఫీ హోతే హైన్, అన్వర్-ఉల్-ఉలుమ్, వాల్యూం. 19, పేజీలు. 59-60)**

ఉహుద్ యుద్ధానికి సంబంధించిన సంఘటనలు ఇక్కడితో ముగిశాయి. ఇప్పుడు, నేను షవ్వాల్ 3 హిజ్రిలో జరిగిన హమ్రాఉల్-అసద్ పేరుతో పిలువబడే మరొక యుద్ధం గురించి మాట్లాడతాను. ఈ యుద్ధంను వాస్తవానికి ఉహుద్ యుద్ధంలో భాగం మరియు దాని వాస్తవ ముగింపుగా చెప్పుకోవచ్చును. హమ్రాఉల్-అసద్ యుద్ధం నుండి సంభవించిన ఫలితాల వెలుగులోనే ఉహుద్ యుద్ధంలో ముస్లింలు నిజమైన విజేతలుగా పరిగణించబడ్డారు.

**(దాయిరాయే మఆరిఫ్ సిరత్ ముహమ్మద్ (స), సంపుటి 7, పేజి 119, బజ్మ్-ఇ-ఇక్బాల్, లాహోర్)**

హమ్రా ఉల్-అసద్ మదీనా నుండి ఎనిమిది మైళ్ల దూరంలో, జుల్-హులైఫాకు వెళ్లే మార్గంలో ఎడమ వైపున ఉంది.

**(ఫర్హాంగ్-ఎ-సిరత్, పేజి 106, కరాచీ, జవ్వార్ అకాడమీ పబ్లికేషన్స్,)**
**(ముజామ్ అల్-బుల్దాన్, డాక్టర్ గులాం జిలానీ బార్క్ పేజి 123, అల్ ఫసీఎ నాష్రాన్ వ తాజిరాన్ కుతుబ్ లాహోర్)**

హమ్రాఉల్-అసద్ యుద్ధానికి గల కారణమేమిటి?. దీనిని గూర్చి ఇలా లిఖించారు. ఉహుద్ యుద్ధం ముగిసిన తరువాత, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సాయంత్రం మదీనాకు తిరిగి వచ్చినారు. తీవ్రంగా గాయపడినప్పటికీ, హుజూర్ (స)తన సహచరుల మద్దతుతో మసీదుకు వచ్చి మగ్రిబ్ నమాజ్ చేశారు. అదేవిధంగా, హుజూర్ (స) ఇషా నమాజ్ చేయడానికి మసీదుకు వచ్చారు. ఇషా నమాజు తర్వాత, మహా ప్రవక్త (స) తన ఇంటికి తిరిగి వచ్చారు, అయితే మదీనాపై దాడి చేయడానికి అబూ సుఫ్యాన్ తన సైన్యాన్ని తీసుకువచ్చే ప్రమాదం ఉన్నందున హుజూర్ (స) రాత్రంతా మేల్కొని ఉన్నట్లుగా మాకు తెలిసిపోయింది. ఈ కారణంగా, మదీనా అత్యవసర పరిస్థితి నెలకొన్నది మరియు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ఇంటి బయట ఎల్లప్పుడూ కాపలాదారులు ఉండేవారు. మహా ప్రవక్త (స) అబూ సుఫ్యాన్ యొక్క ఉద్దేశాలను మరియు అతను మదీనాపై దాడికి సిద్ధమవుతున్నాడో లేదో తెలుసుకోవడానికి కూడా ప్రయత్నాలు చేసారు. ప్రారంభంలో, అబూ సుఫ్యాన్ తన సైన్యంతో వేగంగా మక్కాకు తిరిగి వెళ్ళుతున్నట్లు వార్తలు వచ్చినప్పటికీ, మహా ప్రవక్త (స) మాత్రం ఈ విషయంలో అజాగ్రతగా ఏమిలేకుండెను. తరువాత చోటు చేసుకున్న సంఘటనలు మహా ప్రవక్త (స) యొక్క అంతర్ దృష్టి నిజమని నిరూపించబడింది. రాత్రి ఇంకా గడిచిపోలేదు మరియు అబూ సుఫ్యాన్ తన సైన్యంతో మదీనాపై దాడి చేయడానికి పూర్తిగా సిద్ధంగా ఉన్నాడనే వార్త హుజూర్ (స)కు అందినది. ఏమి జరిగిందంటే, వారు ఉహుద్ నుండి తిరిగి వెళ్ళుతున్నప్పుడు, మార్గమధ్యలో వారికి ఎదురైన ప్రతి ఒక్కరు యుద్ధంను గూర్చి తెలుసుకొని వారిని ఈ విధముగా హేళన చేసేవారు. "మీరు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను చంపలేదు, లేదా ముసల్మానుల స్త్రీలను పట్టుకోలేదు లేదా మీరు వారిని యుద్ధ ఖైదీలుగా బంధించలేదు లేదా యుద్ధ సంపదలతో తిరిగి రాలేదు. అలాంటప్పుడు మీరు విజయం లభించింది? అని ఎలా మాట్లాడు తున్నారు? " ఇటు హేళనలను వింటూ వింటూ ఈ సైన్యం మదీనా నుండి 74 కిలోమీటర్ల దూరంలో ఉన్న రౌహా వద్దకు చేరుకున్నది. అక్కడ బసకూడ చేశారు. ఆపై తమ వద్ద నిజంగా ఖైదీలు లేరని, యద్ధసంపద లేదని, అది తమకు ఇబ్బందిగా ఉందని వారు ఒకరినొకరు చర్చించుకోవడం ప్రారంభించారు. కావున వెనక్కి తిరిగి మదీనాపై దాడి చేయాలని అనుకున్నారు. సైన్యంలోని మరో అధిపతి, సఫ్వాన్ బిన్ ఉమయ్య, వారి నిర్ణయాన్ని గట్టిగా వ్యతిరేకించారు. అంతేగాకా మదీనాపై దాడి చేయాలనే ఆలోచననే ఆలోచించకూడదని, ఎందుకంటే పూర్తిగా ఓటమిని ఎదుర్కొంటారు అని వారు చెప్పారు. అయినప్పటికీ, అబూ సుఫ్యాన్ మరియు అతని ఇతర కుట్రదారులలో ఎక్కువ మంది మదీనాపై దాడి చేయాలని మనం లేకుంటే మక్కాకు ఏ ముఖము పెట్టుకొని వెళ్ళుదాం అని నిర్ణయించుకున్నారు. ఒక వైపు, అబూ సుఫ్యాన్ సైన్యంలో ఈ చర్చలు జరుగుతున్నాయి, మరోవైపు, హజ్రత్ బిలాల్ రజి ఫజర్ నమాజుకు అజాన్ ఇచ్చారు. మరియు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బయటికి వచ్చే వరకు వేచి ఉన్నాడు. అదే సమయంలో, హజ్రత్ అబ్దుల్లా బిన్ అమర్ బిన్ ఔఫ్ ముజ్నీ రజి మహా ప్రవక్త కోసం వెతుకుతూ వచ్చారు. ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం బయటికి వచ్చినప్పుడు, అతను లేచి నిలబడి, తాను తన బంధువుల ఇంటి వైపు నుండి వస్తుండగా మార్గ మధ్యలో అబూ సుఫ్యాన్ మరియు అతని సైన్యం తారసపడింది. ఆ సమయంలలో వారు ఒకరితో మరొకరు "మీరు ఏమీ సాధించలేదు. మీరు ముస్లింలకు ఎలాంటి హాని లేదా బాధ కలిగించలేదు. మీరు వారిని విడిచిపెట్టారు మరియు వారిని నాశనం చేయలేదు. కొందరు అవిశ్వాసులు ఇలా అన్నారు, "మీకు వ్యతిరేకంగా గుమిగూడే ముస్లింలలో చాలా మంది ప్రముఖులు ఉన్నారు. కాబట్టి, మనం వెనక్కి తిరిగివెళ్ళి, మిగిలి ఉన్న వారిని అంతం చేద్దాం" అని చర్చించుకుంటున్నారు. ఇంతలో సఫ్వాన్ బిన్ ఉమయ్య వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించి, "ఓ నా ప్రజలారా! ఇలాంటి మూర్ఖత్వపు చేయకండి!, ఎందుకంటే ఆ వ్యక్తులు ఇప్పుడే యుద్ధం చేశారు, మరియు వారిలో యుద్ధం చేయని వారు మీపై దాడి చేయుటకు వారితో గుమికూడతారని నేను భయపడుతున్నాను. మీకు ఇప్పటికే విజయం లభించింది, కావున మీరు మక్కాకు బయలుదేరంది. మీరు వారి వైపు వెళ్ళినచో మీరు ఓడిపోతారని నేను భయపడుతున్నాను. అని నచ్చజెబుతుండగా నేను విన్నాను" అని సమాచారం అందించారు.

మహా ప్రవక్త (స) ఇది విన్న తరువాత ఇలా అన్నారు, "సఫ్వాన్ అంత తెలివైనవాడు కాదు, కాని ఈ సందర్భంగా అతను చెప్పినది మాత్రం చాలా వివేకవంతమైన విషయమే," అనగా మదీనాపై దాడి చేయకుండా అబూ సుఫ్యాన్‌ను నిరోధించడానికి ప్రయత్నించడం. అయితే, అదే సమయంలో, మహా ప్రవక్త (స) చాలా ఉద్రేకంతో ఇలా అన్నారు,

"నా జీవితం ఎవరికి చెందుతుందో అతనిపై నేను ప్రమాణం చేస్తున్నాను, వారు మదీనాపై దాడి చేస్తే, వారి పేర్లు ఇప్పటికే రాళ్లపై చెక్కబడి ఉన్నాయి, అవి పురాతన శిధిలాల వలె వర్షంలో చెరిగిపోయినట్లుగా వారు కూడ గత రోజు కనుమరుగైనట్లుగా కనుమరుగైపోతారు. ."

**(దాయిరే మారీఫ్ సిరత్ ముహమ్మద్ (స), సంపుటి 7, పేజి 63, 120, ప్రచురణ బజ్మే ఇక్బాల్, లాహోర్) ( సుబుల్ అల్-హుదా వ ర్రషద్ ఫి సిరత్ ఖైర్ అల్ -'ఇబాద్, అనువాదం సంపుటి4, పేజీలు. 267-268, మక్తబ రహ్మానియా లాహోర్)**

ఏది ఏమైనప్పటికీ, ఇన్షా అల్లాహ్ నేను దీని గురించిన మరిన్ని వివరాలను తదుపరి జుమాలో ప్రస్తావిస్తాను. నేను నిరంతరం ప్రస్తావిస్తున్న రెండవ విషయం ప్రార్థన కోసం అభ్యర్థన. ప్రార్థన కొనసాగించండి.

అనుకున్నట్లుగా మరియు భయపడినట్లుగా మరియు అందరికీ తెలిసినట్లుగా - ఇజ్రాయెల్ నేరుగా ఇరాన్‌పై దాడి చేసింది. ఇది ప్రస్తుత పరిస్థితిని మరింత తీవ్రతరం చేస్తుంది.

ప్రపంచ యుద్ధం యొక్క జ్వాలలను మరింత పెంచాలని కోరుకునే ఈ ప్రపంచ నాయకులకు సర్వశక్తిమంతుడైన అల్లా జ్ఞానాన్ని ప్రసాదించుగాకా!. అల్లాహ్ తాలా ముస్లిం సమాజానికి కూడ జ్ఞానం మరియు అంతర్దృష్టిని ప్రసాదించుగాకా!. మరియు ముస్లింలు తమను తాము రక్షించుకోవడానికి మరియు వివేకంతో వ్యవహరించడానికి వారిని ఏకం చేయడానికి వీలు కల్పించుగాకా!.

ఇప్పుడు నేను మరణించిన ఇద్దరు సభ్యులను కూడా ప్రస్తావించాలనుకుంటున్నాను. మొదటిది మౌలానా గులాం అహ్మద్ నసిమ్ సాహిబ్, ఇతను మిషనరీ. అతను గతంలో జామియా అహ్మదీయా రబ్వాలో ప్రొఫెసర్‌గా పనిచేసి ప్రస్తుతం అమెరికాలో ఉంటున్నాడు. 93 ఏళ్ల వయసులో ఆయన ఇటీవల కన్నుమూశారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్.

వారి తండ్రి పేరు సలాహ్ ముహమ్మద్ సాహిబ్. వారు సూర్య మరియు చంద్ర గ్రహణాల సంకేతాలను చూసిన తర్వాత మహదీ కోసం తన శోధనను ప్రారంభించారు. అతను ఈ అన్వేషణలో చాలా సంవత్సరాలు గడిపాడు మరియు

1901 లో, చివరికి బైఅత్ చేయు భాగ్యమును పొందారు. సుదూర ప్రాంతం కావడంతో ఖదియాన్‌ను సందర్శించలేకపోయాడు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయతో, మీర్ సలాహ్ ముహమ్మద్ సాహిబ్ కూడ వసియ్యత్ చేశారు. వారు అహ్మదీయత్‌ను అంగీకరించినందుకు తీవ్రమైన వ్యతిరేకతను భరించాడు. వారి గ్రామంలో వారి ఒక్కరిదే అహ్మదీయ్య కుటుంబం. మీర్ గులాం అహ్మద్ నసిమ్ సాహిబ్ 1947లో చదువుతున్నప్పుడే తన జీవితాన్ని అంకితం చేయాలని రాశారు. వారి అంకిత పత్రం అంగీకరించబడింది మరియు వారికి చదువును కొనసాగించమని ఆదేశించబడింది. 1948లో అహ్మద్ నగర్‌లోని మదర్సా అహ్మదీయాలో చదువు ప్రారంభించారు. భారతదేశం విభజన తర్వాత, వారు 1954లో మౌల్వీ ఫాజిల్‌లో ఉత్తీర్ణత సాధించాడు మరియు జమియాత్-ఉల్-ముబాషిరిన్ నుండి షాహిద్ డిగ్రీని అందుకున్నాడు. అతను 1957లో ఫీల్డ్‌లో సేవ చేయడం ప్రారంభించాడు. 1960లో, అతను సిరా లియోన్‌కు చేరుకుని అక్కడ మూడు సంవత్సరాలు మిషనరీగా మరియు బోలోని అహ్మదీయ పాఠశాలకు హెడ్‌మాస్టర్‌గా పనిచేశాడు. పాకిస్తాన్‌కు తిరిగి వచ్చిన తరువాత, వారి నియామకం జామియా అహ్మదీయాలో జరిగింది. అక్కడ లైబ్రరీకి మేనేజర్‌గా వారు పనిచేశారు. ఒక ప్రొఫెసర్ అందుబాటులో లేనప్పుడు, వారి స్థానంలో తరగతులు కూడా నసీమ్ సాహెబ్ గారు బోధించేవారు. ఆ సమయంలో, వారు పంజాబ్ విశ్వవిద్యాలయం నుండి ఎం.ఏ అరబిలో పట్టభద్రుడయ్యాడు. 1966లో గయానాకు నియమితులయ్యారు. అక్కడ, అతను కేవలం నాలుగు సంవత్సరాలు మాత్రమే పనిచేశాడు. 1970లో, అతను పాకిస్తాన్‌లోని ప్రధాన కార్యాలయానికి తిరిగి వచ్చారు. 1970 నుండి 1975 వరకు, అతను జామియా అహ్మదీయాలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. మరియు ముఖ్యంగా విదేశీ విద్యార్థులకు బోధించారు. 1975 నుండి 1979 వరకు, అతను ఆఫ్రికాలోని జాంబియాలో మిషనరీగా పనిచేశాడు. తర్వాత, 1980 నుండి 1997 వరకు, అతను జామియా అహ్మదీయా రబ్వాలో చరిత్ర మరియు తసవ్వుఫ్ ప్రొఫెసర్‌గా పనిచేశాడు.

వారు సిరోలియోన్, గయానా మరియు జాంబియాలో 11 సంవత్సరాలు పనిచేసినట్లు అతని సంఘటనలలో నమోదు చేయబడింది. మరియు వారు కుటుంబం రహితముగానే ఒంటరిగా ఈ మొత్తం సమయంలో విదేశాలలో ఉన్నాడు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మాగారు ఒకసారి ఒక ప్రసంగంలో నసీమ్ గారి భార్య మరియు వారి త్యాగాలను గూర్చి ప్రస్తావించారు.

వారి భార్య, అమతుల్ మన్నన్ కమర్ సాహిబా రబ్వాలోని ఫజల్-ఎ-ఉమర్ బాలికల పాఠశాలకు మాజీ ప్రధానోపాధ్యాయురాలు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ సేవలో ముందంజలో ఉన్న నలుగురు పిల్లలను అతనికి ఇచ్చాడు మరియు వారందరూ బాగా చదువుకున్నారు.

అమెరికాకు చెందిన డాక్టర్ అబ్దుల్ హఫీజ్ భార్య డాక్టర్ అమతుల్ షకూర్ సాహిబా అతని కుమార్తెలలో ఒకరు. ఆమె నుస్రత్ జహాన్ స్కీమ్ కింద గాంబియా మరియు టాంజానియాలో 11 సంవత్సరాలు పనిచేసింది.

వారు విజ్ఞాన పూరిత రచనలను కూడా రాశాడు. అతను మూడు పుస్తకాలను రచించారు. ఖామున్సు-రుయా (అరబిక్ అక్షరాల సంఖ్యా విలువల ప్రకారం కలల వివరణ) మరియు "తస్సావుఫ్ ది స్పిరిచువల్ సైన్స్ ఆఫ్ మిస్టిసిజం అతని రెండవ పుస్తకం. మూడవ పుస్తకం యాద్-ఎ-అయ్యం, ఇది అతని ఆత్మకథ.

ఆస్ట్రేలియా యొక్క మిషనరీ ఇన్-ఛార్జ్ ఇనాముల్ హక్ కౌసర్ సాహిబ్ ఇలా వ్రాశాడు, "వారు తన విద్యార్థులకు వినయం మరియు సౌమ్యతతో బోధించేవారు, మరియు వారిని జాగ్రత్తగా చూసుకునేవారు. " మరల ఇలా వ్రాసాడు. "నేను బ్రిటిష్ గయానా పర్యటనకు వెళ్లాను. అక్కడ వారి ద్వారా స్థాపించబడిన జమాఅత్‌కు చెందిన మూడు లేదా నాలుగు గ్రామాలను సందర్శించాను. అక్కడ చాలా కాలంగా నివసించే వారందరూ వారిని ప్రేమగా గుర్తు చేసుకున్నారు మరియు వారి ఫోటోను పదిలంగా దాచుకున్నారు. అల్లాహ్ తాలా వారి ద్వారా, బ్రిటీష్ గయానాలో బలమైన సంఘాన్ని స్థాపించాడు.

సురినామ్‌లోని మిషనరీ అయిన లయిక్ ముష్తాక్ సాహిబ్ ఇలా వ్రాశాడు, "గయానాలో ఉన్న సమయంలో, మౌలానా గులాం అహ్మద్ నసీమ్ సాహిబ్ 1967 మరియు 1969 మధ్య మూడుసార్లు సురినామ్‌ను సందర్శించారు, అక్కడ వారు వారాలపాటు ఉండి జమాఅత్‌లను మరల క్రియాశీలంగా చేసేవారు. ఆ సమయంలో, వివిధ కారణాల వల్ల, జమాఅత్‌లోని చాలా మంది సభ్యులు తమను తాముగా జమాఅత్ నుండి విడిపోయారు, కొంతమంది అహ్మదీలు మాత్రమే మిగిలి ఉన్నారు, కానీ వారికి కూడా ప్రధాన కార్యాలయంతో ఎటువంటి సంబంధాలు లేదు. ఈ పరిస్థితులలో గౌరవనీయులైన మౌలానా గులాం అహ్మద్ నసీమ్ సాహిబ్ గయానా నుండి సురినామ్‌కు వచ్చి 15 సెప్టెంబర్ 1967న మొదటి కార్యక్రమాన్ని నిర్వహించారు, దీనికి ఆరుగురు వ్యక్తులు హాజరై సంఘంతో విడదీయరాని బంధాన్ని ఏర్పరచుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. ఆ రోజుల్లో, అహ్మదీయేతర మౌల్వీ షా అహ్మద్ నూరానీ కూడా పాకిస్తాన్ నుండి సురినామ్‌కు వచ్చి, జమాఅత్‌కు వ్యతిరేకంగా ద్వేషపూరిత ప్రసంగాలు చేస్తూ ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి వెళుతుండేవాడు. మౌలానా నసీమ్ సాహిబ్ కూడా అనేక సమావేశాలు నిర్వహించారు. మరియు మౌల్వీ యొక్క ఆరోపణలకు సమాధానం ఇచ్చేవారు. అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి నిజాయితీ గురించి రేడియోలో మూడు కార్యక్రమాలను కూడా నిర్వహించారు. మే 1968లో, తన రెండవ పర్యటనలో, వారు అప్పటికే నిర్మాణంలో ఉన్న మసీదు పక్కన మిషన్ హౌస్‌కు పునాది వేశారు మరియు అది కొన్ని సంవత్సరాలలో పూర్తయింది. వారు లాహోరీ కమ్యూనిటీ యొక్క ఇమామ్ మరియు సున్నీ కమ్యూనిటీ యొక్క ఇమామ్ అయిన అబ్దుర్ రహీం జగ్గను చర్చకు సవాలు విసిరారు. వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నిజాయితీపై వివిధ సాహిత్య రచనలను కూడా ప్రచురించారు.

21 జూన్ 1968న, సభ్యుల ఇంటిలో ప్రశ్నోత్తరాల సమయంలో, కొంతమంది దుర్మార్గపు ముస్లింలు జమాత్ సభ్యులపై దాడికి పాల్పడ్డారు. మరల ఇలా తెలిపారు. "హెడ్ టేబుల్ ఒక గదిలో తలుపు ముందు ఉంచబడింది. మౌలానా సాహిబ్‌కి ఇరువైపులా కూర్చున్న వారు వారిని గదిలోకి నెట్టి బయట నుండి తలుపులు మూసారు. దాడి చేసినవారు జమాత్ సభ్యులను తీవ్రంగా గాయపర్చారు మరియు చెక్క కుర్చీలతో కొట్టారు. ఈ ఘటనలో పురుషులే కాకుండా మహిళలు కూడా తీవ్రంగా గాయపడ్డారు. మౌలానా సాహిబ్ వారిని ఎదిరించేందుకు వీలుగా గది లోపల నుండి బయటకు తీయండని అరుస్తున్నారు. వారు చాలా ధైర్యవంతులు. దుర్మార్గులు మౌలానా సాహిబ్ బ్రీఫ్‌కేసుల్లో ఒకదాన్ని కూడా తీసుకవెళ్ళారు, అందులో వారి పాస్‌పోర్ట్ మరియు ఇతర వస్తువులు ఉన్నాయి. కొద్ది రోజుల తర్వాత పోలీసులు దాన్ని రికవరీ చేయగలిగారు. ఈ సంఘటన తర్వాత, వారు జమాత్ సభ్యుల భద్రతను నిర్ధారించే ప్రయత్నంలో పోలీసులు మరియు సంబంధిత అధికారులతో విస్తృతంగా సంప్రదింపులు జరిపారు.

ఇస్లాం మరియు సమకాలీన సమస్యలపై కల్చరల్ సెంటర్‌లో ఆయన ఉపన్యాసం ఇచ్చారు. కమ్యూనిటీ సభ్యులను ప్రధాన కార్యాలయంతో సంబంధాలు కొనసాగించాలని ఆయన ప్రోత్సహించారు. అందువల్ల, అతని ప్రయత్నాల ఫలితంగా, చెల్లాచెదురుగా ఉన్న జమాఅత్ తిరిగి తన పునాదిని పొందింది. అల్లాహ్ దయతో అక్కడికి వెళ్లిన మిషనరీలు సమాజాన్ని మరింత బలోపేతం చేశారు.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మృతిని స్థాయిని పెంచి, అతని పిల్లలు మరియు సంతానంకు ఈ సద్గుణ లక్షణాలను కొనసాగించేలా చేయుగాకా!.

తదుపరి ప్రస్తావన జమాత్-ఎ-అహ్మదీయా అమెరికా మాజీ అమీర్ డాక్టర్ ఎహ్‌సానుల్లా జాఫర్ సాహిబ్ గారిది. 81 ఏళ్ల వయసులో ఆయన ఇటీవల కన్నుమూశారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారు వసియ్యత్ చేశారు. వారు స్థానిక అధ్యక్షుడిగా సుదీర్ఘకాలం పనిచేశాడు, తరువాత నాయిబ్ అమీర్‌గా, ఆ తరువాత 2002 నుండి 2016 వరకు

| అహాదీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజులుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| అహాదీస్ బోధనలు | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

అమెరికా జమాత్ అమీర్‌గా పనిచేసే అవకాశం లభించింది. వారు చాలా మంచి లక్షణాలను కలిగినవారు, చాలా ప్రేమగలవారు, దయగలవారు, మరియు చాలా సహనంను ప్రదర్శించేవారు. వారికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వారి భార్య కొన్నేళ్ల క్రితం ప్రమాదంలో చనిపోగా, కొడుకు కూడా అదే ప్రమాదంలో చనిపోయాడు. వారు ఈ నష్టాన్ని చాలా ఓర్పుతో మరియు సహనంతో భరించారు. ఎప్పుడూ ఎలాంటి ఫిర్యాదు చేయలేదు.

వారి కుమార్తె డాక్టర్ హనా మరియం ఇలా తెల్పింది, “నా తండ్రి చాలా ధర్మపరుడు మరియు పుణ్యాత్ముడు. వారు క్రమం తప్పకుండా నమాజ్‌లు చేయడం, పవిత్ర ఖురాన్‌ను పఠించడంతో పాటు చందాలు కూడ చెల్లించేవారు. వారు సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌తో తన సంబంధాన్ని బలోపేతం చేయడానికి ఎల్లప్పుడూ కృషి చేసేవారు. పగటిపూట చాలా సార్లు ఒంటరిగా లేదా సమావేశంలో కూర్చున్నప్పుడు చేతులు పైకెత్తి ప్రార్థించేవారు. ఇతరులు తన గురించి ఏమనుకుంటారో అని వారు ఎప్పుడూ చింతించలేదు. జీవితంలో కష్టాలను ఎదుర్కొన్నప్పటికీ, అన్ని పరిస్థితులలో సర్వశక్తిమంతుడైన దేవునికి కృతజ్ఞతతో ఉండాలని వారు ఎల్లప్పుడూ తన పిల్లలకు నేర్పించేవారు. మరల ఇలా తెల్పింది, “నా తండ్రి ఖిలాఫత్ పట్ల చాలా నిజాయితీగా మరియు విధేయతతో ఉండేవారు. అతని మత, చారిత్రక మరియు రాజకీయ పరిజ్ఞానం చాలా విస్తృతమైనది. ఆఖరి సారి హాస్పిటల్ కి వెళ్ళిన రోజు కూడా న్యూస్ పేపర్ చదివారు, నా జుమా ప్రసంగాన్ని విన్నారు. జమాఅత్ చరిత్రకి సంబంధించిన కొన్ని ఇంటర్వ్యూలు చూస్తూ, నన్ను కూడా తనతో పాటు చూడమని అన్నారు. వారు తన విజ్ఞానం లేదా అభిప్రాయాన్ని ఇతరుల విజ్ఞానం మరియు అభిప్రాయాల కంటే ఉన్నతమైనదిగా ఎన్నడూ భావించలేదు. బదులుగా, వారు జాగ్రత్తగా వినేవారు. దాని గురించి ఆలోచించేవారు, మరియు పరీక్షించేవారు. పవిత్ర ఖురాన్ మరియు దాని అనువాదం గురించి అతనికి లోతైన జ్ఞానం ఉంది. మరల ఇలా తెల్పింది. “పవిత్ర ఖురాన్ పదాల అర్థాలను మాకు బోధించడంతో పాటు, మన జీవితాలపై వాటి బోధనల ప్రభావం గురించి కూడా వారు మాకు బోధించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల వారికి ఉన్నటు వంటి ప్రేమ కూడ వారి వ్యక్తిగత జీవితంలో మనకు స్పష్టంగా కనిపిస్తుంది. అదేవిధంగా, వారిలో సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పట్ల చాలా కృతజ్ఞత కూడ ఉన్నది. మరల ఇలా చెప్పింది, “ఒక రోజు వారు భోజనం చేస్తున్నప్పుడు, దుఆ చేయడం ప్రారంభించారు. ఆపై మాకు ఇలా తెలిపారు. కొన్నిసార్లు, మహా ప్రవక్త (స) మరియు సహచరులకు తినడానికి చాలా కష్టముగా భోజనం లభించేది. వారు ఖర్జూరంలను మరియు రొట్టెలను చట్నీలో ముంచుకొని తినేవారు. కాని మనకు ఇన్ని రకాల వంటకాలు ఉన్నప్పటికి కూడ ఇంకా రుచికరమైన వంటకాలను కోరుకుంటూ ఉంటాము. మనము ఎల్లప్పుడు కృతజ్ఞతతో ఉండాలి అని నచ్చజెప్పేవారు. ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడంలో వారికి ప్రత్యేక మక్కువ ఉండేది.

వారికి 1967లో మక్కాకు వెళ్లే అవకాశం లభించింది, ఆ ప్రాయణంలో వారికి నోటితో ఏమీ మాట్లాడకుండానే కేవలం కన్నులతో సహాయం మరియు ఆకలిని వ్యక్తపర్చిన ఒక వ్యక్తి కనిపించాడు. ఆమె చెప్పింది, “మా నాన్న తన వద్ద ఉన్న కొంత డబ్బును అతనికి ఇచ్చాడు. అందుకు ఆ వ్యక్తి తన కన్నులతోనే కృతజ్ఞతలు తెలుపుతూ, ఫుడ్ స్టాల్ వైపు వెళ్ళాడు.” మరల ఇలా చెప్పింది, “కొన్ని సంవత్సరాల క్రితం, మా నాన్న తాను కొన్న మూడు టర్కిష్ రగ్గులను ఇంటికి తీసుకువచ్చాడు. వాటిని చూసి, మా అమ్మ వారితో, అవి చాలా ఖరీదైనవి,పైగా మనకు అవసరం కూడ లేదు కాదా! అని అడిగింది. అందుకు వారు ఇలా అన్నారు. నేను ఏ మహిళ నుండి వీటిని కొనుగోలు చేశానో ఆ మహిళ జీవనోపాది ఈ రగ్గులపై ఆధారపడి ఉన్నది. కావున నేను ఆ మహిళ భావోద్వేగంను చూసి ఆమెకు సహాయం చేయాలని కోరుకున్నాను. ఇతరుల బలహీనతలను కాకుండా వారిలోని మంచిని ఎప్పుడూ చూసేవారు. కష్టాలు ఎదురైనప్పుడు చింతించకూడదని, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నుండే ప్రతీది యాచించాలని, మరియు అల్లాహ్ ప్రసాదించిన దానితో సంతృప్తి చెందాలని అతను ఎల్లప్పుడూ తన పిల్లలకు సలహా ఇచ్చేవారు. ఆమె ఇలా చెప్పింది, “వారు మా అందరికీ ఈ మార్గదర్శకత్వం ఇచ్చేవారు, మరియు పదేపదే గుర్తుచేసే వారు.”

డాక్టర్ నసీమ్ రెహ్మతుల్లా సాహిబ్ వారిని గురించి ఇలా వ్రాశారు, “నేను 1989 నుండి డాక్టర్ ఎహ్సానుల్లా జాఫర్ సాహిబ్‌తో పని చేస్తున్నాను. చాలా పుణ్యాత్ముడు మరియు నీతిమంతుడు. వారికి ఖిలాఫత్ పట్ల చాలా గాఢమైన ప్రేమ ఉంది.

అమెరికా నుండి డాక్టర్ ముబాషర్ ముంతాజ్ సాహిబ్ ఇలా వ్రాశారు, “వారు చాలా సున్నితమైన స్వరంలో కార్యవర్గ సభ్యులకు సూచనలు ఇచ్చేవారు. వారు ఒకరి సూచనతో ఏకీభవించకపోతే, తగు కారణాలను చూపుతూ ఆ సూచనను తిరస్కరించేవారు. వారు తన సూచనలను వారిపై బలవంతముగా రుద్దేవారు కారు. వారు సీరియస్ విషయాన్ని ప్రస్తావిస్తున్నప్పుడు కూడా కఠినస్వరంలో మాట్లాడేవారు కాదు. వారు ఏదైనా వివరించినప్పుడు అది హృదయాలను లోతుగా తాకే విధంగా వివరించేవారు.

మీర్జా ఇషాన్ ఇలా వ్రాశాడు, “ఇహ్సానుల్లా జాఫర్ సాహిబ్‌తో చాలా కాలం పని చేసే అవకాశం నాకు లభించింది. ఒక అమీర్‌గా, వారు జమాత్ మరియు ఖిలాఫత్ సభ్యుల మధ్య బలమైన అనుబంధాన్ని ఎలా ఏర్పరుచుకుంటారో గమనించాను. వారు చాలా సరళమైన స్వభావాన్ని కలిగి ఉండేవారు. సానుభూతి, శాంతిపరులు, పేదల పెన్నిది, ఆడంబరం మరియు కృత్రిమత్వం నుండి దూరముండు వారు, లోభితనం మరియు దురాశ లేనివారు. తన సంపదను జమాత్ మరియు పేదల కోసం ఖర్చు చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేవారు. వారు ఎల్లప్పుడూ పవిత్ర ఖురాన్ యొక్క వ్యాఖ్యానంను మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకాలను అధ్యయనం చేయడంలో నిమగ్నమై ఉండేవారు. అహంకారం, పొగరు, స్వార్థం వంటి వాటివి వారిలో ఆనవాళ్ళు కూడ కనిపించవు. ఏదేని చిన్నపాటి పొరపాటును గూర్చి నేను వారికి లేఖ వ్రాసినా కూడ వారు ఆందోళనకు గురై వెంటనే క్షమాపణలు చెప్పేవారు. మరియు సూచన మేరకు ఆచరించుటకు ప్రయత్నించేవారు. పుస్తకాల పఠనము పట్ల చాలా ఆసక్తి ఉండేది. వారి వ్యక్తి గత లైబ్రరీలో ఇతరులు ఆశ్యర్యపోవునటు వంటి ఎన్నో ప్రత్యేకమైన పుస్తకాలు ఉన్నాయి. వారికి పవిత్ర ఖురాన్ అంటే అమితమైన ప్రేమ. ఏదైనా సమావేశం లేదా సమూహం ఏర్పడినచో వారు పవిత్ర ఖురాన్‌లోని కొన్ని వచనాలను వివరణాత్మకముగా వివరించేవారు. వారి సమావేశాలు ఎల్లప్పుడూ ప్రేమ మరియు నిర్మొహమాట పద్ధతిలో ప్రజలను తన వైపుకు ఆకర్షించేలా ఉండేవి. అమీర్‌గా సేవ చేస్తున్నప్పుడు వారు తన కోసం ఎటువంటి అధికారిక ప్రోటోకాల్‌ను నిర్వహించలేదు. వారు చాలా సరళమైన వైఖరిని కలిగి ఉండేవారు. ”

జహీర్ బజ్వా సాహిబ్ ఇలా వ్రాశాడు, “డాక్టర్ ఎహ్సానుల్లా సాహిబ్ నిశ్శబ్దంగా మసీదుకు వచ్చేవారు, ఎవరూ లేనప్పుడు వారే మసీదును మరియు బాత్‌రూమ్‌లను శుభ్రం చేసేవారని ఒక స్నేహితుడు నాకు చెప్పాడు. ఎందుకు ఇలా చేశావని కారణాన్ని అడగ్గా, దీని ద్వారా తన ఆత్మను పవిత్రం చేసుకునే అవకాశం లభిస్తుందని బదులిచ్చారు. చాలా వినయంగలవారు.” మరల ఇలా వ్రాశారు. “డాక్టర్ సాహిబ్‌కు దేవుని పట్ల ప్రేమలో, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఉన్నత స్థాయిని గుర్తించడంలో మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పట్ల వారికి గల ప్రేమ, మరియు ఖులాఫాల పట్ల వారికి ఉన్న ప్రేమలో ఆదర్శప్రాయుడు. పవిత్ర ఖురాన్ పట్ల వారికున్న ప్రేమను మాటల్లో వర్ణించలేము. నేను వారితో కలిసి వారి కారులో ప్రయాణించినప్పుడల్లా చూశాను వారు పవిత్ర ఖురాన్ సీడిని ప్లే చేసేవారు. మరియు వారి ఇంట్లో ఎల్లప్పుడూ ఎంటిఏ నడుస్తూ ఉండేది. వారు బైతుర్రహ్మాన్ వద్దకు వచ్చినప్పుడల్లా ఎంటిఏ లేదా లేదా ఖురాన్ పఠనం ప్లే చేసేవారు. వారి ఇల్లు ఖురాన్ కాపీలు మరియు ఖుర్ఆన్ తఫ్సీర్‌లతో నిండిపోయింది. దాదాపు ప్రతి గదిలోనూ అల్మారాల్లో లెక్కలేనన్ని పుస్తకాలు ఉన్నాయి. వాటిని అల్మారాలో అమర్చడమే కాదు, వారు వాటిని క్రమం తప్పకుండా చదివేవారు.

వారు రబ్వాలో చదువుతున్నప్పుడు, డాక్టర్ సాహిబ్ తల్లి గారు “ ప్రతిరోజూ హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి మరియు హజ్రత్ మౌలానా గులాం రసూల్ రాజేకీ సాహిబ్‌లను కలుసుకుని దుఆల కోసం వారిని అభ్యర్థించాలి” కోరికను కోరారు. డాక్టర్ సాహిబ్ ఇలా తెలిపారు, ‘నేను సాధ్యమైనంత వరకు

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | **“అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. ”**<br>**(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)** |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

అలా చేసేవాడిని. ఈ పెద్దలిద్దరూ నా చదువు మరియు నా నైతిక శిక్షణలో గొప్ప పాత్ర పోషించారు."వారు అందరినీ ప్రేమించేవారు. కాని నేను పేద అహ్మదీ సభ్యుల పట్ల వారికి ఉన్న ప్రత్యేక ప్రేమను మాటల్లో చెప్పలేను. వారు ఎప్పుడూ ఎవరి గురించి చెడుగా ఆలోచించలేదు, కానీ ఒక సంపన్నుడైన అహ్మదీ జమాఅత్ కోసం ఆర్థిక త్యాగం చేయడానికి ముందుకు రాకపోతే, వారు తన హృదయంలో అట్టి వ్యక్తిని గూర్చి బాధపడేవారు. వవారు కొన్నిసార్లు దానిని వ్యక్తపరుచారు కూడ. ప్రతి అహ్మదీ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి నిజమైన స్థాయిని గుర్తించాలని వారి ప్రగాఢ కోరిక. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సందేశంను మనం అర్థం చేసుకోవాలని, తదనుగుణంగా వ్యవహరించాలని, ఆపై ఇతరులకు ప్రచారం చేయాలని ఆయన ఆకాంక్షించారు. దీని కోసం వారు కొత్త మరియు విభిన్న మార్గాల గురించి ఆలోచించేవారు. కొన్నిసార్లు నాకు కూడా వ్రాసేవాడు. వారు మసీదుల నిర్మాణంపై చాలా శ్రద్ధ చూపారు మరియు వారి పదవీ కాలంలో అనేక మసీదులు నిర్మించబడ్డాయి. దుఆపై ఆయనకు గట్టి నమ్మకం ఉండేది. ఒకసారి, కార్యవర్గ సమావేశంలో దుఆ యొక్క గొప్పతనాన్ని తక్కువగా అంచనా వేసే విధంగా ఎవరో పలికారు. ఇలా తెలిపారు. నేను ఆ సందర్భంలో వారి చూపించినంత కోపంను మరెన్నడు కూడ చూడలేదు.

"చాలా సాధారణ జీవితాన్ని జీవించేవారు. వారికి ఏదైనా కోరుకుంటే, అది మసీదులను నిర్మించాలనే కోరిక ఒక్కటే. ఎవరెన్ని చెప్పినా అతను వినేవాడు, కానీ మసీదు కట్టవద్దని ఎవరైనా చెబితే, అతనికి చాలా కోపం వచ్చేది. వారు ఆరోగ్యంగా ఉన్నన్ని రోజులు ప్రతి గురువారం అతను విల్లింగ్‌బోరోలోని బైతున్నసర్ మస్జిద్ మొత్తాన్ని ఒక్కరే శుభ్రం చేసేవారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అతనికి ఆర్థిక త్యాగాలలో పాలుపంచుకునే అవకాశాన్ని ప్రసాదించాడు.

ప్రస్తుత అమెరికా అమీర్‌గా కొనసాగుతున్న మీర్జా మగ్ఫూర్ అహ్మద్ సాహిబ్ ఇలా వ్రాశారు: "సర్వశక్తిమంతుడైన అల్లాహ్ డాక్టర్ ఎహ్‌సానుల్లా జాఫర్ సాహిబ్‌కు చాలా కాలం పాటు జాతీయ ఉపాధ్యక్షుడిగా మరియు తరువాత అమెరికా అమీర్‌గా సేవలందించే అవకాశాన్ని ప్రసాదించాడు." అమీర్‌గా ఉన్న సమయంలో, నేను అమెరికాను మూడుసార్లు సందర్శించాను. వారు పర్యటనలను అద్భుతమైన రీతిలో నిర్వహించారు. మరల ఇలా వ్రాశారు: "చాలా సంవత్సరాలుగా అనారోగ్యంతో ఉండడం వలన నడవడం, ప్రయాణాలు చేయడం తగ్గించారు. కానీ అమీర్‌గా తన బాధ్యతలను శ్రద్ధతో సంతోషంగా నిర్వహించేవారు. మాట్లాడుతున్నప్పుడు, తరచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బోధనల ఆధారముగా సంభాషణలు జరిపేవారు. వారు ఏదేని అంశంపై మాట్లాడేటప్పుడు,హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఆధారం చేసుకొని, హుజూర్ (స) పుస్తకాలను ఆధారం చేసుకొని సంభాషించేవారు. హుజూర్ (అ)తో ఒక ప్రత్యేకమైన అనుబంధాన్ని బహిర్గతం చేసేవారు. ఖిలాఫత్ పట్ల ప్రగాఢ విధేయతను కలిగి ఉండేవారు." మరల ప్రస్తుత అమీర్ గారు నాకు వ్రాశారు, నేను జారీ చేసిన అన్ని మార్గదర్శకాలను వెంటనే జమాఅత్ సభ్యులకు చేరవేయడానికి ప్రయత్నించేవారని పేర్కొన్నారు. ఏది ఏమైనప్పటికీ, ఇంతకు ముందు చెప్పినట్లుగా, ఖిలాఫత్ పట్ల వారి విధేయత ఆదర్శప్రాయమని నేను కూడా చూశాను. వారు తన వ్యక్తిగత అభిప్రాయాన్ని విడిచిపెట్టేవారు, సంతోషంగా ఆచరించేవారు.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారిని మన్నించుగాకా! మరియు దయను ప్రసాదించుగాకా! వారి స్థాయిని ఉన్నతీకరించుగాకా!. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారి పిల్లలను రక్షించుగాకా!. మరియు వారి పుణ్యకార్యాలను కొనసాగించేలా చేయును గాకా!.

**129 వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్**

**సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 129వ జల్సా సాలానా ఖాదియాన్ కొరకు 27, 28, 29, డిసెంబర్ 2024 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించారు, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.**

**( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన అవతరణ ఉద్దేశ ఐదు విభాగాలను ప్రస్తావించిరి. వాటిలో ఒక విభాగము కరపత్రముల ప్రచురణ. అనగా ప్రచారము, నిదర్శనమును పూర్తి చేయుటకు కరపత్రముల ప్రచురణ. ఒక చోట వారిట్లనిరి.

"నిదర్శనమును పూర్తి చేయుటకు వ్యతిరేకులు, తిరస్కృతుల ఆహ్వానములో నేడు నేను 40 కరపత్రములను ప్రచురించదలచితిని. తద్వారా నేను ఏ కార్యమునకై పంపబడినానో దానిని పూర్తి చేసినానని ఏకేశ్వరుడైన అల్లాహ్ ఆస్థానములో ప్రళయ దినమున చెప్పగలను".(అర్బయీన్1 రూహానీ ఖజాయిన్ సంపుటి 17 పుట 343)

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఒక చోట ఇట్లు తెలిపిరి. "హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉదాహరణ మన ముందున్నది. అనారోగ్యముతో నున్నను దివారాత్రులు కష్టపడేవారు. కరపత్రము తర్వాత కరపత్రము ప్రచురించేవారు. వారి పనిని చూచి ప్రజలు ఆశ్చర్యపడేవారు. ఒక కరపత్రము ఇచ్చిన తర్వాత దాని ప్రభవాము అనగా ఆ కరపత్రము వలన ఏర్పడిన వ్యతిరేకత చల్లారక ముందే మరొక కరపత్రము ప్రచురించేవారు. ఈ సందర్భమున కరపత్రము జారీ చేయుట వలన ప్రజలలో దురభిప్రాయము ఏర్పడునని సభ్యులు అభిప్రాయపడేవారు. కాని వారు ఖాతరు చేయకుండా లోహమును వేడిలోనే మరల్చవచ్చునని అనేవారు. ఉత్సాహములో ఏ మాత్రం చల్లదనము వచ్చినా వెంటనే మరో కరపత్రము ప్రచురించేవారు. తద్వారా మరల వ్యతిరేక ఉత్సాహము ఉప్పొంగేది. వారు రాత్రింబవళ్లు ఇలాగే పని చేసిరి. ఇదే సఫలమునకు కారణము. ఈ కారణమును మనము అవలంభించినచో సఫలము కావచ్చును. వ్యతిరేకత తగ్గవలెనని ఆలోచించకూడదు". (అల్‌ఫజల్ దినపత్రిక ఖాదియాన్ దివి:9 నవంబర్ 1943 పుట 2 సంపుటి 31 నం.263)

వ్యతిరేకత ఎదురగుచుండగానే కరపత్రము కూడ ప్రచురించవలెను. అప్పుడే ప్రభావము ఏర్పడును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలమునే హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ప్రస్తావించుచు ఇట్లనిరి. "హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలములో ప్రచారము కరపత్రముల ద్వారా జరిగేది. ఆ కరపత్రములు రెండు, నాలుగు పుటలలో యుండెడివి. వాటి వలన దేశములో విప్లవము ఏర్పడేది. అధికముగా వాటిని ప్రచురించేవారు. ఆ కాలములో అధికమనగా ఒకటి రెండు వేల సంఖ్యని భావించేవారు. కొన్ని సార్లు పది పది వేల సంఖ్యలో కూడ కరపత్రములు ప్రచురించబడేవి. కానిప్పుడు మన జమాఅత్ ఇరవై రెట్లు అధికముగా గలదు. ఇప్పుడు కరపత్రముల ప్రచారమనగా యాభై యాభై వేలు లేదా లక్ష లక్ష పంఖ్యలో కరపత్రములు ప్రచురించవలెను. అప్పుడు కరపత్రములు ఎలా మన వైపు ప్రజలను ఆకర్షించునో చూడుము. గతములో కరపత్రములు 12 సార్లు ప్రచురించబడినచో ఇప్పుడు సంవత్సరములో రెండు మూడు సార్లు చేసినను రెండు లేదా నాలుగు పుటలకు పరిమితం చేసినను అవి ఒక్కొక్క లక్ష లేదా రెండు రెండు లక్షల సంఖ్యలో ప్రచురితమైనచో అవి ఏ విధముగా విప్లవము సృష్టించునో తెలియును".

(ఖుత్బాతె మహ్‌మూద్ సంపుటి 33 పుట 5,6 అల్‌ఫజల్ 11 జనవరి 1952)

ఈ కాలములో అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపి ఇస్లాం పునరుజ్జీమునకు సంకల్పించి, నిజమైన బోధనను జారీ చేసినాడని ప్రపంచమునకు సందేశము అందవలెను. తన దాసులను షైతాన్ నుండి రక్షించుటకు ఇప్పటికి అల్లాహ్ తాలా తన అవతారులను పంపునని ప్రపంచమునకు తెలియవలెను. ఈ విధముగా పని చేసిన జమాఅతులలో చాలా మట్టుకు అల్లాహ్ తాలా కృపానుసారము గొప్ప అనుకూల ఫలితములు వెలువడినవి. స్పేన్‌లో జామిఆ విద్యార్థులను నేను పంపియుంటిని. వారక్కడ చాలా పని చేసినారు. సుమారు మూడు లక్షల వరకు వివిధ కరపత్రములు పంచి పెట్టిరి. ఇదే విధముగా ఇప్పుడు జామిఆ కెనడా విద్యార్థులు స్పేనిష్ దేశములలో, మెక్సికోకు వెళ్లి ఈ కరపత్రములను పంచి పెట్టిరి. అల్లాహ్ కృపానుసారము దీని వలన ప్రచార మైదానములో విశాల మార్గములు తెరుచుకొన్నవి. బైఅత్‌లు కూడ అయినవి.

కనుక ఇందు కొరకు ఒక కరపత్రము తర్వాత మరొకటి ప్రచురించవలెను. పెద్ద పెద్ద పుస్తకములు పంచి పెట్టే బదులు వీటిని పంచిపెట్టవలెను.

కరపత్రముల ప్రచురణ ఏ విధముగా యుండవలెనో తమ అభిప్రాయమును తెలుపుచు ఒక చోట మాట వరుసలో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. తాము స్వయముగా కరపత్రములు ప్రచురించుతామని కొందరు కోరెదరు. ఆ కాలములో కూడ కోరేవారు. ఇప్పుడు అంత సంఖ్యలో చేయకున్నను కొందరైనా తమ వైపున ప్రచురించవలెనని కోరుదురు. (12వ పేజీలో)

## హజ్రత్ ఇమాం మహ్దీ అలైహిస్సలాం కాలంలో సూర్య, చంద్ర గ్రహణములను గూర్చిన భవిష్యవాణి.

" హజ్రత్ ఇమాం మహ్దీ అలైహిస్సలాం సత్యనిదర్శనము సూర్య, చంద్ర గ్రహణ సంకేతాల ఆధారముగా." అను ఈ ఉపన్యాసమునకు మన యజమాని, మన ప్రియతమ నాయకులు హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఒక హదీస్‌యే కేంద్ర బిందువు. చివరి కాలంలో అవతరించబోవు హజ్రత్ ఇమాం మహ్దీ అలైహిస్సలాం సమయమున సూర్య, చంద్ర గ్రహణములు రమజాన్ మాసపు నిర్ణీత తేదీలలో సంభవించును, అతి హజ్రత్ ఇమాం మహ్దీ అలైహిస్సలాం కొరకు ఒక సంకేతమగునని అందులో ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గొప్ప భవిష్యవాణి చేసినారు.

అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా తెల్పినాడు.

**ఆలిముల్ ఘైయిబి ఫలా యుజ్‌హిరు అలా ఘైయిబిహీ అహదన్ ఇల్లా మనిర్తజా మిన్ రసూలిన్.** అనగా అల్లాహ్‌యే రహస్యములన్నియు నెరుగువాడు. కనుక అతడు తమ రహస్యమును తనకు ప్రీతి పాత్రుడైన ప్రవక్తకు తప్ప మరెవరిపై బహిర్గతం చేయడు. కనుక అతడు (అల్లాహ్) అతనిని (తన ప్రవక్తను) కాపాడుచు అతనికి ముందు, వెనక నిశ్చయముగా నడుచును. (జిన్స్:27-28) అనగా అతడు అతనికి అధికముగా పరోక్ష విద్యలు అందించును. ఈ సూక్తితో మనకు తెలియున దేమనగా, అల్లాహ్ తాలా ప్రవక్తలకు అల్లాహ్‌తో అతి సమీప సంబంధము ఉంటుంది. వారు ఇతరుల కంటే ప్రత్యేకతను చాటునంతగా రహస్యమయ విద్యలను పొందుతుంటారు.

ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అల్లాహ్ తాలా చాలా అధికముగా రహస్యమయ విద్యను అందించినాడు. ఈ క్రమంలోనే హుజూర్ (స) ఇలా భవిష్యవాణి చేశారు. అంతిమ కాలములో ప్రపంచము అల్లాహ్ నుండి దూరమైనప్పుడు అతడు దాని మార్గదర్శకము కొరకు ఒక మసీహ్, మహ్దిని అవతరింప జేయును. వారి ద్వారా విశ్వాసము మరల ప్రపంచములో స్థాపించబడును. వారి ద్వారానే ఇస్లాం పునర్:నిర్మాణం జరుగును. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం రాబోవు వాగ్దతను గుర్తించుటకు అనేక సంకేతములు తెలిపారు. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిన వాగ్దాత మసీహ్, వాగ్దాత మహ్దీ కాలపు అనేక గుర్తులను హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు తాలా అన్‌హు గారు తమ పుస్తకము " దావతుల్ అమీర్" లో ప్రస్తావించారు. వాటిలోని సూర్య చంద్ర గ్రహణముల సంకేతములను గూర్చి నేనిక్కడ ప్రస్తావించెదను.

హిజ్రి 4వ శతాబ్దములో హజ్రత్ అలీ బిన్ ఉమర్ అల్ బఘ్దాది అద్దారే ఖుత్నీ (హిజ్రి 306 నుండి హిజ్రి 385) గారు చాలా గొప్ప హదీస్ పండితులుగా ప్రాచుర్యంను పొందారు. వారు తమ గ్రంథము సునన్ దారే ఖుత్నీలో హజ్రత్ ఇమామ్ బాఖిర్ ముహమ్మద్ బిన్ అలీ రజియల్లాహ్ తాలా అన్‌హు (వీరు హజ్రత్ ఇమామ్ జైనుల్ ఆబిదీన్ రజియల్లాహ్ తాలా అన్‌హు సుపుత్రులు) గారి కథనమును ఆధారము చేసుకొని ఈ క్రింది హదీస్‌ను పేర్కొన్నారు.

**" ఇన్న లిమహ్‌దీనా ఆయతైయిని లమ్ తకూనా మున్‌జు ఖలఖ అల్లాహు స్సమావాతి వల్ అర్‌జ యన్‌కసిఫుల్ ఖమరు లి అవ్వలి లైలతిన్ మ్మిన్ రమజాన తన్‌కసిఫు శ్శంషు ఫి న్నిస్‌ఫి మిన్‌హు. "**

(సునన్ దారే ఖుత్నీ, సంపుటి 1, పేజీ 188, ముద్రణ అన్సారి ఢిల్లి)

అనగా మన మహ్దీ కొరకు రెండు సంకేతములు నిర్ణయించబడినవి. భూమ్యాకాశముల సృష్టించబడినప్పటి నుండి ఏ అవతారుని కొరకు ఈ సంకేతములు ప్రత్యక్షము కాలేదు. వాటిలో ఒకటి ఏమనగా వాగ్దాత మహ్దీ కాలములో చంద్రునికి (దాని నిర్ణీత రాత్రులలో) మొదటి రాత్రి గ్రహణము సంభవించును. సూర్యునికి (దాని నిర్ణీత దినములలో) మధ్య దినమున గ్రహణము సంభవించును. ఇవి ఎంత గొప్ప సంకేతములనగా, భూమ్యాకాశములు సృష్టించబడినప్పటి నుండి ఏ అవతారుని కొరకు ఈ సంకేతములు ప్రత్యక్షము కాలేదు.

ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలియపర్చిన ఈ అద్భుత, సాటిలేని భవిష్యవాణిని ముస్లిం మత పెద్దలు తమ పుస్తకములలో పొందుపరుస్తూ వచ్చారు. సున్నీ, షీఆ ఇరు పక్షముల హదీస్ పుస్తకములలో ఈ హదీస్ మనకు లభించును. ఈ హదీస్ పొందుపర్చబడిన పలు పుస్తకముల సూచనలు ఇలా గలవు.

(1) ఫతావా హదీసియా హాఫిజ్ ఇబ్నే హజర్ మక్కీ (రచయిత: అల్లామా షేఖ్ అహ్మద్ షహాబుద్దీన్ హజర్ అల్ ముహౌసమీ ముద్రణ మిస్ర్ పేజి 31)

(2) అహ్వాలుల్ ఆఖీరహ్ (రచయిత హాఫిజ్ ముహమ్మద్ లఖూకే పేజి 23, ముద్రణ హిజ్రి 1305)

(3) ఆఖీరి గత్ (రచయిత మౌల్వీ ముహమ్మద్ రమజాన్ హన్ఫీ ముజ్తబాయి ముద్రణ హిజ్రి 1278)

(4) హుజజుల్ కిరామహ్ (రచయిత, నవాబ్ సిద్దీఖ్ హసన్ ఖాన్ గారు పేజి 344)

(5) అఖాయిదుల్ ఇస్లాం (రచయిత మౌలానా అబ్దుల్ హఖ్ గారు హుహద్దిస్, డిల్లి పుట 182 ముద్రణ హిజ్రి 1292)

(6) ఖియామత్ నామా ఫార్సీ "అలామాతే ఖియామత్ " ఉర్దూ (రచయిత హజ్రత్ షాహ్ రఫీఉద్దీన్ గారు ముహద్దిస్ డిల్లి.)

(7) ఇఖ్తిరాబుస్సాఅహ్ (రచయిత నవాబ్ సిద్దీఖ్ హసన్ ఖాన్ గారు పేజి 106, ముద్రణ హిజ్రి 1301)

(8) మక్తూబాతే ఇమామ్ రబ్బాని ముజద్దిద్ అల్ఫేసాని సంపుటి 2, పేజి 132.

(9) షీఆ వారి నమ్మకమైన పుస్తకములు బహారుల్ అన్వార్ సంపుటి 13, పేజి 85, అక్మాలుద్దీన్ పేజి 368

(పై సూచనలన్నియు గౌ॥ స్వర్గీయ మలిక్ అబ్దుర్రహ్మాన్ ఖాదిమ్ గారి పుస్తకము అహ్మదియ్యా పాకిట్ ముద్రణ క్రీ॥ శ॥ 1938, గౌ॥ మౌల్వీ అబ్దుల్ హఖ్ ఫజల్ ముబల్లిఘ్ సిల్‌సిలా అహ్మదియ్యా గారి పుస్తకము " రమజానుల్ ముబారక్ ప్రాముఖ్యత, ప్రాధాన్యతకు రెండు ఆకాశ సాక్ష్యములు సూర్య, చంద్ర గ్రహణములు" ముద్రణ ప్రచురణ విభాగము అహ్మదియ్యా జమాఅత్ హైదరాబాద్ నుండి తీసుకోబడినవి)

హజ్రత్ షేఖ్ నేమతుల్లాహ్ వలీ రహ్మతుల్లాహ్ అలైహి ఢిల్లి చుట్టు ప్రక్కల నివాసముండేవారు. భారత దేశ దైవ మిత్రులలో ఒకరు. వారి కాలము హిజ్రి 560. వారి కవితా సంగ్రామం ఆధారముగా వారు తమ ఫారసీక కవిత్వములో ఇట్లు తెల్పినట్లు కథనము గలదు.

ఫార్సీ...

అనగా: వారొక్కరే మహ్దీ, ఈసా రెండు లక్షణములు కలిగియుందురు.

చంద్రునికి, సూర్యునికి గ్రహణము పట్టినట్లు నేను చూచుచున్నాను.

అదే విధముగా అహ్‌లే హదీస్ పెద్దలు మౌలానా మౌల్వీ హాఫిజ్ ముహమ్మద్ మౌలానా బారకల్లాహ్ లఖూకే గారు తమ పుస్తకము అహ్వాలుల్ ఆఖిరహ్‌లో ఈ పంక్తిని వ్రాసారు.

అనగా: ఒక హదీసు కథనములో రమజాన్ మాసములో ఆ సంవత్సరము 13వ తేదీన చంద్ర గ్రహణము, 27వ తేదీన సూర్య గ్రహణము సంభవించునని వ్రాసి యున్నది.

**(14వ శతాబ్దపు అనిర్వచనీయ ప్రాముఖ్యత రచయిత గౌ॥ మౌలానా దోస్త్ ముహమ్మద్ షాహిద్ గారు , పేజి 122)**

ఈ పంక్తిలో చంద్ర గ్రహణ తేదీ 13 రమజాన్, సూర్య గ్రహణ తేదీ 27 రమజాన్ అతి తెలుపబడినది. పవిత్ర హదీస్, ప్రకృతి చట్టము ప్రకారము ఈ తేదీలు 13 మరియు 28 అగునని ముున్ముందు స్పష్టము చేయబడును.

పవిత్ర ఖుర్‌ఆన్‌లో ప్రళయ దినము సమీపించు ప్రస్తావనలో గ్రహణ ప్రస్తావన గలదు. అది ఈ హదీస్‌ను గట్టిగా బలపరుచును. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా తెల్పినాడు.

**వ ఇజా బరఖల్ బసరు, వఖసఫల్ ఖమరు, వజుమిఅ శ్శంషు వల్ ఖమరు, యఖూలుల్ ఇన్‌సాను యౌమిజిన్ అయినల్ మఫర్రు.** (అల్ ఖియామహ్:8-11)

అనగా నీవు సమాధానముగా ఇట్లనుము. చంద్ర గ్రహణము సంభవించును, సూర్య చంద్రులు ఏకము చేయబడును. మానవుడు ఆనాడు ఫలాయనమగు మార్గమేది ? అని అనును.

అవతరించే వాగ్దాత కాలము అంతిమ కాలములో సూచించబడెను. అందుకే పవిత్ర ఖుర్‌ఆన్ నుండి కూడ పైన ప్రస్తావించిన హదీసును బలపరుచు విషయము లభించును. అనగా ఈ భవిష్యవాణి మూలము పవిత్ర ఖుర్‌ఆన్‌లో గలదు. వివరణ హదీసులో గలదు.

ఇంజీల్‌లో కూడ ఇట్లు గలదు. హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం తమ అవతరణ సంకేతములలో ఒక సంకేతము " సూర్యుడు చీకటి మయమగును, చంద్రుడు తన కాంతిని వెదజల్లడు అని " తెలిపిరి.

**(మత్తయి: అధ్యాయము :24, వచనము:29)**

కల్కి అవతారుడు అవతరించినప్పుడు సూర్య, చంద్రాదులకు గ్రహణము సంభవించునని మహాత్మ సూర్దాస్ గారు కూడ భవిష్యవాణి చేశారు. వారిట్లు వ్రాసారు.

అనగా : **దుష్టుడు,దుష్టున్ని కీటకముల వలె నాశనము చేయును. సూర్య చంద్ర గ్రహణము సంభవించును. రక్తపాతము అధికమగును.**

(సూర్ సాగర్)

సిక్కుల మత పవిత్ర గ్రంథము శ్రీ గురు గ్రంథ్ సాహిబ్‌లో ఇట్లు వ్రాసి యున్నది.

అనగా: భాగ్ గారిట్లనిరి. మహారాజా వారు రాజాబల్‌ను ఓడించిరి. పాపిష్టులను నాశనము చేసిరి, భక్తులను ఆనందపరిచిరి. మహారాజా వారు నిహకలంక్‌గా అవతరించినప్పుడు సూర్య, చంద్రాదులు అతని వెంట యుండును. అనగా అతని కొరకు సాక్ష్యమిచ్చును.

(పైన వ్రాసిన రెండు సూచనలు గౌ॥ మౌల్వీ బషీర్ అహ్మద్ ఢిల్లీ గారి పుస్తకము ముస్లిహ్ ఆఖిరుజ్జమాన్ నుండి తీసుకోబడినవి. ముద్రణ నజారత్ దావత్ వ తబ్లీఘ్)

సారాంశమేమనగా, ఇతర మత గ్రంథాలలో కూడ సూర్య చంద్ర గ్రహణముల సంకేతముల గురించి ప్రస్తావన గలదు. దారే ఖుత్నీ హదీస్‌లో ఈ సంకేతము గురించి చాలా వివరముగా గలదు. దానిని నేనిప్పుడు ప్రస్తావించు చున్నాను.

**సూర్య, చంద్ర గ్రహణము ప్రకృతి చట్ట ఆధారముగా:**

సూర్య, చంద్ర గ్రహణములు ప్రకృతి చట్టముతో ముడిపడియున్నవి. పవిత్ర ఖుర్ఆన్ ప్రకృతి చట్టము వైపు పదే పదే దృష్టిని మరల్చమని సూచిస్తుంది. కావున సూర్య, చంత్ర గ్రహణముల గురించి ప్రకృతి చట్టమును ప్రస్తావించుట సమంజసమని భావిస్తున్నాను. దీని వలన పవిత్ర హదీసును అర్థము చేసుకొనుటకు సహాయము లభించును. సూర్యుడు, చంద్రుడు, భూమిల వ్యవస్థలతో సూర్య, చంద్ర గ్రహణమునకు సంబంధము గలదు. సూర్య, చంద్ర, భూ వ్యవస్థలను గూర్చి పవిత్ర ఖుర్ఆన్ చాలా గొప్పరీతిలో ప్రస్తావించినది. యాసీన్ అధ్యాయము మధ్యలో ఈ సూక్తులు గలవు.

అనువాదం: భూమి మొలపించిన దానిలో నుండి, స్వయం వారి ప్రాణం నుండి వారు ఎరుగని వస్తువుల నుండి కూడ వివిధములైన జతలను పుట్టించిన వాడే పవిత్రుడు. రాత్రి కూడ వారి కొరకు ఒక గొప్ప సంకేతము. దానిలో నుండి మేము పగలును తీసుకొందుము. దాని తరువాత వారు హఠాత్తుగా చీకటిలో పడి పోవుదురు. సూర్యుడు ఒక నిర్ణీత స్థానము వైపు పయనించుచున్నాడు. ఇది శక్తి మంతుడైన, సర్వజ్ఞుడైన అల్లాహ్ నిర్ణయించిన శాసనము. చంద్రున్ని (చూడుము) మేము దానికి కూడ స్థావరములను నియమించి ఉన్నాము. ఇది (ఆ స్థావరములను దాటుచు) ఒక పురాతన కొమ్మువలె అయిన తరువాత తిరిగి వచ్చును. సంవత్సర భ్రమణలో ఎప్పుడేని చంద్రుని వద్ద చేరు శక్తి సూర్యునికి లేదు. సమానత్వమును అవలంభించి పగలును (సూర్యుని) పట్టే శక్తి రాత్రికి (చంద్రునికి) లేదు. ఇవన్నియు నిర్ణీత మార్గములలో సులభముగా నడుచుచు పోవును.

5 సూక్తులను నేను పఠించాను. అల్లాహ్ తాలా జంటలను పుట్టించినాడను గొప్ప ప్రాథమిక యదార్థమును మొదటి సూక్తిలో ప్రస్తావించెను. భూ భ్రమణ ఫలితముగా ఏర్పడు రాత్రి, పగలును రెండవ సూక్తిలో ప్రస్తావించెను. సూర్యుని కదలికను గూర్చి మూడవ సూక్తిలో ప్రస్తావన గలదు. చంద్రుని ప్రస్తావన 4వ సూక్తిలో గలదు, 5వ సూక్తిలో సూర్య, చంద్రుల పగలురాత్రుల ప్రస్తావన కలిపి గలదు. అనుభవము, శాస్త్రము ప్రకారము తెలియనదేమనగా, భూమి, చంద్రుడు ఒక దాని వెనుక ఒకటి భ్రమించును. ఒక నెలలో ఒక భ్రమణమును పూర్తి చేయును. భూమి, చంద్రుని జంట సూర్యుని చుట్టు తిరుగును. ఒక భ్రమణమును ఒక సంవత్సరములో పూర్తి చేయును.

సూర్యుడు తమ జంటలతో (అనగా భూమి, చంద్రుడు ఇందులో ఉన్నారు) కలిసి నక్షత్ర వీధి చుట్టు భ్రమించును. ఒక భ్రమణమును సుమారు 20 కోట్ల సంవత్సరములలో పూర్తి చేయును. మన సూర్యుని చుట్టు అనన్య నక్షత్రములు, నక్షత్ర వీధులు తమ తమ కాలములో భ్రమించుచున్నాయి. **సుబ్‌హానల్లజి ఖలఖల్ అజ్‌వాజ కుల్లహా.**

పవిత్ర ఖుర్ఆన్ తెలిపినట్లు, శాస్త్రము దీనిని వివరించినట్లు సూర్యుడు, చంద్రుడు తమ తమ నిర్ణీత పరిధిని దాటి బయటికి వెళ్ళవు. ప్రకృతి చట్టము అనుసారము అవి పని చేయును. ప్రకృతి చట్టముల ప్రకారమే సూర్యునికి, చంద్రునికి గ్రహణము సంభవించును. చంద్రుడు భూమి చుట్టు భ్రమించుచు సూర్యుని కాంతి భూమిపై పడని విధముగా సూర్యునికి ఎదురుగా వచ్చినప్పుడు సూర్య గ్రహణము సంభవించును. భూమి, చంద్రుడు, సూర్యుని మధ్య భూమి నీడ చంద్రునిపై పడే విధముగా వచ్చినప్పుడు చంద్ర గ్రహణము సంభవించును. ఖగోళ శాస్త్ర భాషలో చంద్ర గ్రహణము ఫుల్ మూన్ (నిండు చంద్రుడు) సమయంలో పట్టును. సూర్య గ్రహణము న్యూ మూన్ (నెలవంక) సమయంలో పట్టును.

గ్రహణము సంభవించుటకు సూర్యుడు, చంద్రుడు, భూమి మూడు ఒకే వరుసలో ఉండుట అనివార్యము. లేదా సుమారు ఒకే వరుసలో ఉండవలెను. చంద్రుడు, భూమి పరస్పరము ఒకదాని చుట్ట ఒకటి తిరిగే స్థాయి రెండు సూర్యుని చుట్టు తిరిగే స్థాయిలో సుమారు 5 డిగ్రీల తేడా యుండును. ఈ తేడా లేనిచో ప్రతి నెల గ్రహణ నియమావళి పూర్తి అవుతుంది. ఫలితముగా ప్రతి నెల సూర్య, చంద్ర గ్రహణాలు సంభవించెవి. కాని ఈ తేడా వలన ఒక సంవత్సరములో అధికముగా 7 సార్లు గ్రహణము సంభవించవచ్చును. (వీటిలో 5 సూర్య గ్రహణాలు, 3 లేదా 2 చంద్ర గ్రహణములు సంభవించును) సూర్యగ్రహణముల సంఖ్య చంద్ర గ్రహణముల కంటే ఎక్కువగా ఉండును. కాని చంద్రునికి గ్రహణము సంభవించి నప్పుడు అది చాలా దూర ప్రాంతము నుండి కనిపించును. సూర్య గ్రహణము తక్కువ ప్రాంతము నుండి కనిపించును. కనుక ఒక నిర్ణీత ప్రాంతము నుండి సూర్య గ్రహణము కంటే చంద్ర గ్రహణమే అధికముగా కనిపించును.


చంద్ర గ్రహణము చాలా క్లిష్టమైనది. చంద్రుడు, భూమి మధ్య దూరములో , కాంతి ప్రయాణములో హెచ్చు తగ్గులు సంభవించును. ఒకసారి చంద్రుని వేగము మొదటి నెలలో వేగవంతమగును. ఒక్కొసారి నెల చివరలో అధిక వేగమగును. సూర్యుని దూరము, వేగము కూడ హద్దుల లోపల హెచ్చు తగ్గులు సంభవించుచుండును. కాని అంతయు ఒక లెక్క ప్రకారము జరుగును. పవిత్ర ఖుర్ఆన్ ఈ విషయమును ఇట్లు తెల్పినది. **అశ్శంషు వల్ ఖమరు బిహుస్‌బాని** దూరము, వేగములో ఏర్పడు హెచ్చు తగ్గుల ప్రభావము గ్రహణ తేదీలపై పడుతుంది. గ్రహణ తేదీల హద్దులు కూడ నిర్ణయించబడి ఉన్నవి.

ఖగోళ శాస్త్రజ్ఞులు న్యూ మూన్ (నెలవంక) నుండి నెలను ప్రారంభిస్తారు. వాస్తవానికి సూర్య, చంద్ర లాంగిట్యూడ్ ఒక్కటే ఉంటుంది. అప్పుడు చంద్రుడు అసలే కనిపించడు. కాని చంద్రుడు కనిపించేంత పెద్దగైనప్పుడు హిజ్రి నెల ప్రారంభమగును. హిజ్రి క్యాలండరును వినియోగించినచో చంద్ర గ్రహణము నెలలోని 13,14,15, తేదీలలో ఏదేని ఒక తేదిన సంభవించును. అదే విధముగా సూర్య గ్రహణము 27, 28, 29వ తేదీలలో ఏదేని ఒక తేదీన సంభవించును. చంద్ర గ్రహణము మొదటి రాత్రి , సూర్య గ్రహణము మధ్య రోజున సంభవించునని భవిష్యవాణిలో తెలుపడం జరిగింది. కావున చంద్ర గ్రహణము కొరకు రమజాన్ 13వ తేదిన, సూర్య గ్రహణము కొరకు రమజాన్ 28వ రోజు నిర్ణయించబడెను.

మొదటి రాత్రి అనగా మొదటి తేది కాదు. చంద్ర మాస 13వ తేది అవుతుంది. .......... ప్రథమ, ద్వితీయ, తృతీయ రాత్రి చంద్రున్ని అరబ్బీలో హిలాల్ అంటారు. నాలువ రాత్రి నుండి 12వ రాత్రి వరకు ఖమర్ అని అంటారు. 13వ రాత్రి నుండి 15వ రాత్రి వరకు బదర్ అని అంటారు.

**(అఖ్బరుల్ మవారిద్, సంపుటి 2)**





EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 8. Thursday, 05 SEP 2024 Issue No. 36.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

## హజ్రత్ ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం ఆగమనము గురించి భవిష్యవాణి పూర్తి కావడం.

పవిత్ర హదీసు భవిష్యవాణి ఏ విధముగా పూర్తిగావించబడింది? ఇప్పుడు దీని నేపథ్యమును వివరిస్తాను. అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాతు వస్సలాం క్రీ.శ॥ 1835వ సంవత్సరంలో జన్మించారు. నిష్టాపరత, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ప్రేమానురాగాలు, ఇస్లాం సేవలో వారి జీవితము నిర్విరామంగా కొనసాగినది. క్రీ॥ శ॥ 1876 నుండి తమరి తుది శ్వాస వరకు దైవవాణిని పొందుతువచ్చారు. ఈ క్రమంలోనే అనగా క్రీ॥ శ॥ 1882లో వారికి అవతరణ దైవవాణి ఈ క్రింది అక్షరములలో అందినది.

అనువాదం: ఓ అహ్మద్! అల్లాహ్ నీకు శుభము కలిగించెను. ధర్మ సేవలో నీవు విసిరిన బాణమును వాస్తవానికి నీవు కాదు అల్లాహ్ తాలాయే విసిరెను. ఎవరి తాతముత్తాతలు హెచ్చరించబడలేదో వారిని హెచ్చరించుటకు, నేరస్తుల మార్గము స్పష్టమగుటకు అల్లాహ్ తాలా నీకు పవిత్ర ఖుర్ఆన్ విద్యను అనుగ్రహించెను. నేను అల్లాహ్ తాలా తరుపున నియమించడిన వాడనని, నేను అందరి కంటే ముందు విశ్వసించుచున్నానని ప్రజలకు తెలుపుము.

(బరాహీనే అహ్మదియ్య, భాగము 3)

అల్లాహ్ ఈ విధముగా కూడ వారికి తెలిపెను.

**ఖుల్ ఇన్‌ది షహాదతన్ మినల్లాహి ఫహల్ అన్‌తుమ్ మూమినీన్.**

**ఖుల్ ఇన్‌ది షహాదతన్ మినల్లాహి ఫహల్ అన్‌తుమ్ ముస్లిమూన్.**

అనగా వారికిట్లు చెప్పుము. నా వద్ద ఒక దైవ సాక్ష్యము గలదు, మీరు దానిని స్వీకరించగలరా?.

మరల వారికి చెప్పుము నా వద్ద ఒక దైవ సాక్ష్యము గలదు, మీరు దానిని విశ్వసించగలరా?.

వారు ఈ దైవవాణులను తమ ప్రముఖ గ్రంథమైన బరాహీనే అహ్మదియ్యలో ప్రచురించారు.

అల్లాహ్ తాలా ఆదేశమును పాటించుటలో భాగంగా వారు 14వ శతాబ్ధికి సంస్కర్త అని ప్రకటించారు.

అల్లాహ్ తాలా నుండి ఆదేశము పొందిన తరువాత వారు 23 మార్చి 1889 తేదీన లుధియాన ప్రాంతములో మొదటి బైఅత్ తీసుకున్నారు. హజ్రత్ అల్ హాజ్ హాఫిజ్ నూరొద్దీన్ రజియల్లాహు అన్‌హు (వారి మరణం తరువాత మొదటి ఖలీఫాగా ఎన్నుకోబడ్డారు) అందరి కంటే ముందు బైఅత్ చేశారు. మొదటి రోజు 40 మంది హుజూర్ (అ) హస్తముపై బైఅత్ చేశారు. నేను ప్రాపంచికము కంటే ధర్మమునకు ప్రాధాన్యతను ఇస్తామని ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ చేశారు. అప్పటి వరకు ముజద్దిద్‌గా మాత్రమే ప్రకటించుకున్నారు. క్రీ॥శ॥ 1890 చివరిలో హజ్రత్ ఈసా (ఏసుక్రీస్తు) అలైహిస్సలాం మృతి చెందారని, వారి రాక అనగా వారి పోలికతో ఉన్నటు వంటి వ్యక్తి ద్వారా పూర్తి కావలసియుండెనని, ఆ వ్యక్తి తానేనని అల్లాహ్ తాలా తనకు తెల్పినట్లుగా ప్రకటించారు. ఈ విషయమును గురించి వారికి అందిన దైవవాణులలో ఒక దైవవాణి ఈ విధముగా గలదు.

“ అల్లాహ్ తాలా ప్రవక్త అయినా మరియమ్మ కుమారుడు మసీహ్ మరణించెను. వాగ్దానానుసారము అతని పోలికలో నీవు అవతరించావు. **వకాన వఅదల్లాహి మఫ్ఊలా** (తజ్‌కిరహ్:పేజి 187)

అల్లాహ్ తాలా నుండి ఈ విషయాన్ని తెలుసుకున్న తరువాత తానే మసీహ్ మౌవూద్, మహ్దీయే మౌవూద్ అని ప్రకటించుకున్నారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారం వీరి ద్వారనే ఇస్లాం పునర్: వైభవము నిర్ణయించ బడియున్నది. వారు తమ ప్రకటనను నిరూపించుటకు నిదర్శములను చూపించ సాగారు. వారు ఫతహ్ ఇస్లాం, తౌజీహే మరామ్, ఇజాల ఔహామ్ అను పుస్తకాలను కూడ రచించారు. కాని ఆ కాలపు ముస్లిం పండితులు వారిని తిరస్కరించారు. వారికి నాస్తికుడు, అవిశ్వాసుడు, దజ్జాల్ అనే పేర్లు పెట్టారు. నవూజ్ బిల్లాహ్. వారిని త్రీవముగా వ్యతిరేకించారు కూడ.

వారు నూరుల్ హఖ్ అను పుస్తకమును అరబ్బిలో రచించారు. అందులో అల్లాహ్ తాఆ ఆస్థానములో రోధించుచు దుఆ చేసిన పదములు ఇలా గలవు.

“ ఓ అల్లాహ్! నేను నీ వైపు నుండి కాదా?. ఇప్పుడు శాపము, తిరస్కరణ అధికమైనది. **ఫఫ్‌తహ్ బయిననా వ బయిన ఖైమినా బిల్ హఖ్ఖి వ అన్‌త ఖైరుల్ ఫాతిహీన్.** ఓ అల్లాహ్! ఆకాశము నుండి నా కొరకు సహాయమును పంపుము. ఆపద సమయములో తన దాసునికి సహాయము చేయుటకు రా!. నేను బలహీనుడిని, నీచుడిగా చూడబడుతున్నాను. నా జాతి ప్రజలు నన్ను నెట్టివేశారు. అవహేళనకు గురి చేశారు. బదర్ రోజున నీవు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సహాయము చేసినట్లే నాకు సహాయమును అందిచుము.

వఅఫ్‌జ్‌నా యా ఖైరుల్ హాఫిజీన్ ఇన్నక రబ్బుర్రహీమ్.

**(రుహాని ఖజాయిన్ సంపుటి 6, పేజి 6, నూరుల్ హఖ్ భాగం 1)**

హుజూర్ (అ)పై చేయబడిన విమర్శలలో సూర్య, చంద్ర గ్రహణములకు చెందిన భవిష్యవాణి పూర్తి కాలేదని చేయు విమర్శ కూడ ఒకటి. అప్పుడు అల్లాహ్ తాలా ఒక ఆకాశ సంకేతమును చూపించెను. అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారం హిజ్రి 1311వ సంవత్సరంలో అనగా 1894వ సం॥లో పవిత్ర రమజాన్ మాసములో నిర్ణీత తేదీలలో చంద్ర, సూర్య గ్రహణములు సంభవించినవి. చంద్ర గ్రహణము రమజాన్ మాసపు 13వ తేది అనగా 21 మార్చి 1894లో రాత్రి ప్రారంభ సమయంలోనే సంభవించినది. సూర్య గ్రహణము రమజాన్ మాసపు 28వ తేది అనగా ఏప్రిల్ 6వ తేది శుక్రవారమున సంభవించినది. ఈ వార్త 1894వ సం॥నాటి క్యాలెండర్‌తో పాటు ఆజాద్ పత్రిక, సివిల్ ఏండ్ మిలటరీ గెజిట్ లో కూడ ఈ గ్రహణము గురించి ప్రస్తావించబడెను. అదే విధముగా ప్రొఫేసర్ టి.వి వోన్ అపోల్జ్లోర్ గారి కనాన్ ఆఫ్ ఇక్లిప్స్ అనే పుస్తకములో క్రీ॥ పూ ॥ 1208వ సంవత్సరం నుండి క్రీ॥ శ॥ 2161 వరకు సంభవించిన, సంభవించబోయే గ్రహణముల ఆంగ్ల తేదీలను పొందుపర్చినారు. ఈ పుస్తకములో పై తేదీలు మనకు లభిస్తాయి. ఉస్మానియా యూనివర్సిటి హైదరాబాద్ ఖగోళ శాస్త్ర గ్రంథాలయములో ఈ పుస్తకము ఉన్నది. 1894 సం॥ సంభవించిన గ్రహణమును గూర్చి న్యూటికల్ ఆల్మానిక్ లండన్ అనే గ్రంథము నుండి కూడ నిరూపిత మవుతుంది. అల్ హందులిల్లాహ్.

---

దీని గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి.

“ఈ కరపత్రములను కేంద్రము నుండి ప్రచురించి, వాటిని పంచిపెట్టివలెను. వాటి ప్రచురణను పెంచవలెను. స్వంతముగా కరపత్రములను ముద్రించడంతో నా పేరు కూడ రావలెనని స్వయం ప్రసన్నత కలుగును. ఇది ఎంత ఘోర వ్యాధి అనగా దీని గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక సంఘటనను ప్రస్తావించేవారు. (అనగా కొందరికి స్వయం ప్రసన్నత లేదా తమ అభిప్రాయమును వ్యక్తపరచుట, తన ప్రొజెక్షన్ ను కొందరు కోరుదురు. దీని గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సంఘటనను ప్రస్తావించేవారు. ఒక స్త్రీ యుండెను. ఆమె ఒక ఉంగురము చేయించుకొనెను. కాని ఒక్క మహిళ కూడ దానిని పొగడలేదు. ఒక రోజు ఆమె తన ఇంటికి నిప్పు పెట్టెను. ప్రజలు గుమికూడినప్పుడు ఈ ఒక్క ఉంగురము తప్ప ఏమి మిగల లేదని అనెను. దీనిని ఎప్పుడు చేయించితివని ఒకరు ప్రశ్నించెను. ఈ ప్రశ్న ఇంతకు ముందు ఎవరైనా అగిడియుంటే నా ఇల్లు కాలిపోయేది కాదని ఆ స్త్రీ అనెను. వాస్తవానికి పేరు ప్రతిష్టలు పొందు కోరిక ఎటువంటిదనగా అది ఎవరికి తగులునో అతన్ని కాల్చి బూడిద చేయును. కాని ఆ వ్యక్తికి తెలియనే తెలియదు”.

(అహెమ్ ఔర్ జరూరి ఉమూర్, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 13 పుట 340)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz